ఆరు రాష్ట్రములలో కాంగ్రెసువారు పదవుల నిరాకరించిరి

సంయుక్త రాష్ట్రములలో గోవిందవల్లభ పంతుగారును; మధ్య రాష్ట్రములలో ఖరేగారును; బొంబాయి రాష్ట్రంలో ఖేర్ గారును; బీహారురాష్ట్రంలో శ్రీకృష్ణ సింహగారును; ఉత్కళరాష్ట్రంలో విశ్వనాథదాసుగారును; మద్రాసురాష్ట్రంలో సి. రాజగోపాలాచారిగారును; కాంగ్రెసుపార్టీ నాయకులు గవర్నరులచే మంత్రివర్గ నియామకమునకై ఆహ్వానింపబడిరి. గవర్నరులకుగల ప్రత్యేకాధికారముల విషయమై అఖిలభారత కాంగ్రెసు కమిటీవారి తీర్మానమునందు సూచింపబడిన రీతిగ హామీ కోరగా గవర్నరులు ఇవ్వ నిరాకరించిరి. కాంగ్రెసువారు మంత్రిపదవుల స్వీకరించనిచో [illegible] సానుభూతితో గవర్నరులు తోడ్పడెదమనిరి. ఇందువలన కాంగ్రెసు నాయకులు అంగీకరించక మంత్రివర్గము నియమించుటకు నిరాకరించిరి.

మద్రాసు.

మద్రాసు అసెంబ్లీ కాంగ్రెసుపక్షపు నాయకుడగు సి. రాజగోపాలాచారిగారు 25, 26 27 వ తేదీలయందు గవర్నరుగారిని సందర్శించి మంత్రివర్గ నిర్మాణము విషయమై అఖిలభారత కాంగ్రెసు సంఘమువారు గావించిన నిర్ణయమును వివరించి, ప్రత్యేకాధికారముల నుపయోగింపకుండుటకై గవర్నరుగారు అంగీకరింపవలయునని కోరిరి. గవర్నరుగారికి తనకును జరిగిన సంభాషణల వివరములు రాజగోపాలాచారిగారు మద్రాసునకు హిందీ ప్రచారోత్సవము జరుపుటకు విచ్చేసియుండిన గాంధీమహాత్మునకు తెలియజేసిరి.

ఇండియా చట్టము ననుసరించి పార్లమెంటువారు ప్రత్యేకాధికారముల తనపై పెట్టిరనియు, కాన యీవిషయమై వాగ్దానమొసగుటకు తనకు అధికారములేదనియు, గవర్నరుగారు ప్రత్యుత్తరమిచ్చిరి. కాని రాజగోపాలాచారిగారు మంత్రివర్గ మేర్పరుప అంగీకరించినచో సకలవిధముల తాను సామరస్యముతో తోడ్పడ సిద్ధముగనున్నట్లు తెలిపిరి. కాంగ్రెసువారు కోరిన కోరికలు గవర్నరు అంగీకరించకపోవుటచేత రాజగోపాలాచారిగారు మంత్రివర్గ నియామకముచేయ నిరాకరించిరి.

రాజగోపాలాచారిగారి ప్రకటన.

మంత్రివర్గ నిర్మాణము విషయమై గవర్నరుగారికిని తనకును జరిగిన సంభాషణలు భగ్నమగుటను గురించి సి. రాజగోపాలాచారిగారు ఈ క్రింది ప్రకటన గావించిరి:—

మద్రాసు రాష్ట్రమున మంత్రివర్గము నేర్పరుపవలయునని మద్రాసు గవర్నరుగారు నాకు పంపిన ఆహ్వానము ననుసరించి, 25, 26, 27 వ తేదీలయందు నేను వారిని సందర్శించి ఈ విషయమై సంభాషణలు జరిపితిని. ఒకసమయమునకై ఈ బాధ్యతను అంగీకరింప నేను సిద్ధముగనున్నట్లు తెలిపితిని.

ఇండియా ప్రభుత్వ చట్టము ననుసరించి రాష్ట్రముల కియ్యబడిన స్వాతంత్ర్యాధికారములను పూర్తిగ అమలు జరుపుటకు నాకును నా మంత్రివర్గమునకును సంపూర్ణ స్వాతంత్ర్య ముండవలయుననియు, నేను అధికారమునందుండి, ప్రభుత్వ నిర్వహణ బాధ్యతను వహించుచున్నంతకాలము గవర్నరుగారు తన ప్రత్యేకాధికారముల నుపయోగించ కూడదనియు మంత్రుల సలహాలను నిరాకరింప కూడదనియు నేను కోరితిని.

కాని గవర్నరుగారు సహకారమును సద్భావమును మాత్రమే ప్రకటించిరి. కాని ప్రత్యేకాధికారముల నుపయోగింపనని ఎట్టివాగ్దానము నివ్వ జా[illegible]యిరి. ఇట్టి పరిస్థితులలో నేను మంత్రివర్గ మేర్పరుపజాలనని వారికి తెలిపితిని.

కాంగ్రెసువారు కోరినది ఏమి?

గవర్నరుగారితో సంభాషించినప్పుడు కాంగ్రెసువారు కోరుచున్న దేమిటో నేను స్పష్టపరచితిని. ఇండియా ప్రభుత్వచట్టమునందు వెంటనే కొన్ని సవరణలను గావింపవలయుననిగాని, చట్టమునందు సూచింపబడిన రాష్ట్రీయ స్వాతంత్ర్యాధి కారములను విపుల మొనర్పవలయుననిగాని కాంగ్రెసువారు కోరుటలేదు. ప్రత్యేకసందర్భముల విషయమై చట్టమునందు విధింపబడిన నిర్ణయములను పాటించుచు, రాష్ట్రములకు సంబంధించిన విషయములందు ఐక్యము కలుగుటకే [illegible]

రాజప్రతినిధికి ఇండియామంత్రికి ఇవ్వబడిన ప్రత్యేకాధికారములనుకూడ పాటించుచు, కేవలము తమకివ్వబడిన ప్రత్యేకాధికారముల నుపయోగింపకుండునట్లు రాష్ట్రముల గవర్నరులు వాగ్దానమివ్వవలయుననియే కాంగ్రెసువారు కోరుచున్నమాట అని వివరించితిని. ప్రభుత్వవర్గ మేర్పరచు బాధ్యతను అంగీకరించుటకు గవర్నరుగారు ఈసవరణను అంగీకరించుట అవసరమని నేను చెప్పితిని.

రాష్ట్రమునందలి ప్రజలు అత్యధికసంఖ్యాకులుగ ఎన్నుకొనిన పక్షపునాయకుని గవర్నరుగారు ఆహ్వానించి మంత్రివర్గము నేర్పరుపవలయునని కోరునప్పుడు, తన బాధ్యతలను నిర్వహించు విషయమై ఇట్టిమాటను అవసరమని ఆ పక్షమువారు నిర్ణయించుకొనినప్పుడు, ఇట్టి మాటను అంగీకరించుటకు చట్టమునుసరించి గవర్నరుకు అధికారమున్నదని నేను వాదించితిని. గవర్నరు తన విచక్షణనుపయోగించి ప్రత్యేకాధికారములను చలాయించవలయునని చట్టమున సూచింపబడినది. ప్రత్యేకాధికారముల నుపయోగించుటకు నిజముగ రాష్ట్రముల గవర్నరులకే సర్వాధికారమున్న వాటిని ఉపయోగించుటకును ఉపయోగింపక ఊరకుండుటకును కూడ వారికి అధికారమున్నట్లుగ పరిగణింపవలెను. తమ బాధ్యతలను నిర్వహించుటకు గవర్నరుగారు ప్రత్యేకాధికారముల నుపయోగింపకూడదని మంత్రులుకోరినచో, ఈ అధికారములను చలాయించ నిరాకరించుటవల్లనే గవర్నరుగారు తన విచక్షణను చూపినవారయ్యెదరు. ఇట్లు ప్రవర్తించుటకు గవర్నరులకు అధికారము లేదనిన రాష్ట్రముల కివ్వబడిన స్వాతంత్ర్యము కేవలము బూటకమని చెప్పవలసియుండును. చట్టము క్రొత్తదైనను పద్ధతులు ప్రాతవియనియు, డౌనింగు వీధినుండి భారతదేశమును పరిపాలించుపద్ధతియందు ఎట్టి మార్పుకలుగ లేదనియు దీనివల్ల స్పష్టమగుచున్నది.

నిజముగ రాష్ట్రములకు స్వాతంత్ర్య మివ్వబడినదా?

215 మంది సభ్యులుగల శాసనసభయందు ప్రత్యేక సంఘములకు, సంస్థలకు, ప్రత్యేక ప్రాతినిధ్యమివ్వబడినను కాంగ్రెసువారు 159 స్థానములను ఆక్రమించుకొనిరి. పెద్దల సభయందుకూడ కాంగ్రెసుపక్షమువారే అధికసంఖ్యాకులుగ ఎన్నుకొనబడిరి. ప్రజల ఎన్నికలయందు ఈ విధమున విస్పష్టముగ తమ విశ్వాసమును ప్రకటించినప్పుడు, చట్టమునకు విరుద్ధముగాని విధమున గవర్నరు కాంగ్రెసునాయకునకు ప్రత్యేకాధికారముల నుపయోగింపకుండునట్లు వాగ్దానమిచ్చుటకు వీలులేదనుట వల్ల, మాంటుసంస్కరణముల ననుసరించి రాష్ట్రీయ ప్రభుత్వములకు సంపూర్ణముగ బాధ్యత అధికారము ఇవ్వబడినదనియు, ఈ రాష్ట్రీయ స్వాతంత్ర్యమును ఆధారముగ గైకొని రాష్ట్రములు వృద్ధిచెందవచ్చునని బ్రిటిషుమంత్రులు ప్రముఖులు గావించిన ప్రకటనలు కేవలము నిరాధారములైనవని స్పష్టమగుచున్నది.

ఈహామీ కోరుటకు కారణము.

గవర్నరులు ఈహామీను అంగీకరింపనిచో కాంగ్రెసువారు ప్రభుత్వ నిర్వహణ బాధ్యతను అంగీకరింప వీలులేదు. ఇంతవరకు కాంగ్రెసునకును ప్రభుత్వమునకును ఎన్నియో విషయములందు తీవ్రముగు సంఘర్షణ యేర్పడి యుండెననియు ఈ రెండు సంస్థలు కేవలము ప్రతిపక్షులుగ నుండెననుట చరిత్రాంశము. పార్లమెంటు సాంప్రదాయముల ననుసరించి ప్రభుత్వాధికారు లందరు నూతన మంత్రివర్గపు అధికారమును సంపూర్ణముగ అంగీకరించి లోబడి పనిచేయుదురని గవర్నరులు హామీ యివ్వజాలనిచో కాంగ్రెసువారు ప్రభుత్వ బాధ్యతలను నిర్వహింపజాలరు. మంత్రులకు అడ్డతగులుటకై ఏదో ఒక నెపముమీద వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు గవర్నరు గారిని కోరుట పరిపాటియైన మంత్రులపరిపాలనము జరుపుట అసాధ్యమగును. కాంగ్రెసునకును ప్రభుత్వమునకును జరిగిన సంఘర్షణము దృష్టియందుంచుకొనిన ఇట్టిపరిస్థితు లేర్పడునను భయముతోమట సందేహించుట ఆశ్చర్య ముండదు. కావుననే అధికారమునందు ప్రవేశించుటకు పూర్వము గవర్నరులు ఇట్టిహామీ ఇవ్వవలయునని కాంగ్రెసువారు కోరవలసి వచ్చెను. గవర్నరులవద్దనుండి ఇట్టి వాగ్దానములను పొందక మంత్రిపదవుల నంగీకరించి వైషమ్యముపడిన పరిస్థితి యేర్పడినపుడు ఉద్యోగములను వదలుట పరిహాసపద్ధతి కాజాలదు. కేవలము రాష్ట్రములందైనను తమ అధికారములను ప్రజాప్రతినిధుల కొసగుటకు బ్రిటిషువారు సిద్ధపడినచో కాంగ్రెసువారు తమ విధానము మార్చుకొనుట పరియగును. ఎట్టి సగౌరవముగాని ఉద్యోగపదవులయందు ప్రవేశించి, ప్రమాణముగాని కర్తవ్యముగాని వీలులేక అవమానకరమగు పరిస్థితులను సహించుచు కొంతకాలము గడపుటకన్న ప్రారంభమునందే బ్రిటిష్‌వారి మనోభావమును ఈవిధమున స్పష్టముగ గ్రహింపగలిగి ఉద్యోగముల నిరాకరించుట అన్నివిధముల దేశమునకు క్షేమకరమైన విషయమని నేను అభిప్రాయపడుచున్నాను.

రాష్ట్రమునందలి 60లక్షలమంది వోటర్లు కాంగ్రెసు అభ్యర్థులను అత్యధిక సంఖ్యాకులుగ ఎన్నుకొని కాంగ్రెసు పట్ల తమకుగల అభిమానమును విశ్వాసమును ప్రకటించిరి. ఈవిధముగ ప్రజలు ప్రకటించిన విశ్వాసమునకు పాత్రులుగ నుండవలయునను ఉద్దేశముతో నేను వారి యొక్కయు, దేశముయొక్కయు గౌరవమును వృద్ధిచేయవలయుననియు, ప్రజలకు కొన్ని లాభములను కలుగజేయవలయుననియు ఉద్దేశించితిని. వ్యక్తులకుగాని, పక్షమునకుగాని, ఈవిధముగ లాభము కలుగవలయునని నేనుద్దేశించియుండిన ఉద్యోగములు పదవులకై చేరియుండెదను. కాని నేను ఈతాత్కాలిక అధికారమును అంగీకరింపక దేశమునకు స్థిరమగు లాభమును కలుగజేయ ప్రయత్నించితిని. ఉద్యోగముల నంగీకరించి సంస్కరణముల స్వరూపమును చూపుటకై ప్రయత్నించితిని. కాని సివిలు సర్వీసు ఉద్యోగులు ఈప్రయత్నమును ప్రతిఘటించి గవర్నరులు మామూలు కబుర్లు తప్ప స్పష్టమగు వాగ్దానము నియ్యకుండునట్లు పనిచేసిరి.


భవిష్యత్తు కర్తవ్యము

కాంగ్రెసువారి కర్తవ్యము స్పష్టమైనది. కాంగ్రెసువారు తమ బలముపై ఆధారపడి తమ కార్యక్రమమును నిర్వహించుచుండవలెను. ఇండియా ప్రభుత్వచట్టపు 93 వ సెక్షను ననుసరించి సంస్కరణములకు అనుబంధములగు ప్రజాసంస్థలను మూలకు నెట్టి నిరంకుశాధికారమును చలాయించుటకు గవర్నరులకు అధికారమున్నది.

మన జన్మహక్కు అగు స్వాతంత్ర్యమును మనము పొందుటకు మనల నడ్డగించు శక్తి ప్రపంచమునం దెవరికి లేదని ప్రజలు గుర్తెరుగవలయునని కోరుచున్నాను. కాంగ్రెసు బలము నిశ్చయమైనదని మనము విస్పష్టమగువిధమున నిరూపించియున్నాము. స్వలాభముకొరకు కాంగ్రెసు నాయకులు పని చేయుటలేదని ప్రతిపక్షులు కూడ అంగీకరింపక తప్పదు. మన ఆదర్శమును మనము సాధించుటకు భగవంతుడు అధికమగు సంకల్పబలము ప్రసాదించుగాక యని ప్రార్థించుచున్నాను.

ఎప్పటివలెనే ప్రభుత్వ పరిపాలనము సక్రమమగు విధముగ జరుగగలదని ప్రజలకు నిరూపింప ప్రభుత్వమువారు ప్రయత్నించెదరు. సంస్కరణముల నిజస్వరూపమును ఈ విధమున బహిర్గతమగుటచే ప్రజలకు ఒక విధమగు సంతృప్తి కలుగ

దీనికొరకు 5 వ పేజీ లో చూడుడు.


లోధ్ర
సుప్రసిద్ధమైన
గర్భాశయ రోగనివారిణి
అన్ని షాపులయందు
దొరకును
కేసరికుటీరం-ఔషధశాల
మద్రాసు

ఆవేదన

చదలవాడ పిచ్చయ్య

యిన్నాళ్లనుండి మన
హృదయకుహరంలోన
ఆపినా, అగ్నింత
రగిలి లేచిందోయ్!

*

ఆపశక్యంగాను
అగ్నిరావిల్లేను
దగ్గరకువస్తేను
భగ్గు, భగ్గుమండి
అందరి, గుండెల్ని
అదరగొట్టిందోయ్!

*

కష్టపడువర్గాన్ని
యిష్టమొచ్చినరీతి
పీడించి, పీడించి
పీల్చినా, రక్తాన్ని
పొట్టనిండా త్రావి
పోవ, వీల్లేదోయ్!

*

మేము సంపాదించి
మీచేతబెట్టిన
ధనమంత వకచోట
దాచుంచరాదంటూ,
నిలబెట్టి, వీధిలో
నీతి చెప్తుందోయ్!

*

కూడులేకొందరము
కుళ్లిచస్తుంటేను
మస్తుగా తినివీరు
వస్తువులనన్నిటిని
దాచుకొనుటనేను
తావుండదంటోయ్!

*

ఆగదోయ్ యికముందు
సాగదోయ్ తంత్రము
కష్టపడువారిదే
కాదె? రాజ్యంతాను
సోమరికి అంగుళో
చోటుండరాదంటూ
వేయినాల్కలతోడ
వెలిగి చెప్తుందోయ్!

*

మొనరువచ్చారంటె
మెరసి అగ్నితో
ఆవేదనెక్కువై
ఆవేశమెక్కువై
మాడ్చేసి, మసిజేసి
మట్టిజేస్తుందోయ్!

—వాహిని.

తూర్పు గోదావరిజిల్లా జమీన్ రైతు మహాసభ.

ఈనెల మార్చి 20 వ తేది ఆంధ్రపత్రికలో తూర్పు గోదావరిజిల్లా జమీన్ రైతు మహాజనసభను గూర్చిన వార్తను చూడగా నాకు ఆశ్చర్యము గలిగినది. ఈసభను జరిపించుటకు యిష్టాగోష్టిసభ యొకటి జరిగినట్లు వార్త తెలుపుచున్నది. అట్లు సమావేశమైన పెద్దలెవరు? వారెచ్చోట సమావేశమైనారు? ఎంత మంది ఆసభకు హాజరయ్యారో? సభాధ్యక్షులెవరో యేమియు తెలియుట లేదు. కాని జిల్లా జమీన్ రైతు మహాజనసభను జగ్గంపేటలో జరిపించుటకు మాత్రము ఆ యిష్టాగోష్టిసభ నిశ్చయించినట్లు తెలియుచున్నది.

అసలు, ఆసభను సమావేశం చేస్తూ యున్నట్లు యెవరు ఏ పత్రికలోగాని, కరపత్రములలోగాని ప్రకటించియుండ లేదు. జమీన్ రైతు యుద్యమము యెడల అభిమానముగల వారెవరికీ ఆసభ జరుగుచున్నట్లే తెలియదు. కాని వార్త చూస్తే మూడుతాలూకాల "వాస్తవ్యులు" సమావేశమైనట్లు కనిపించుచున్నది. ఎవరు ఆవాస్తవ్యులు?

ఒకవైపున యీ ఏప్రియల్ నెలలో 14, 15 తేదీలయందు కోటిపల్లి గ్రామమున జిల్లారైతు మహాజనసభను జరిపేటందుకు విశేషమైన కృషి జరుగుతూ యున్నది. అట్టిసందర్భములో ఏప్రియల్ మొదటి వారములో జగ్గంపేటయందు జమీను రైతు మహాసభకు ఆహ్వానసంఘము ఎన్నుకొంటురని, ప్రకటింపబడుట శోచనీయము. కోటిపల్లిలో జరుగబోయే రైతుమహాజనసభ, ఏయొక్క లంక రైతుల కొరకుగాని గవర్నమెంటు రైతుల కొరకుగాని కాదు. రైతుగాయున్న ప్రతివానియొక్క కష్టసుఖాలను బహిరంగం చేయుటకొరకే యీసమావేశము జరుగుతోంది.

కాబట్టి తూ గో॥ జిల్లాలోని రైతు యుద్యమాభిమానులకు నేను చేయు విజ్ఞప్తి యేమంటే ప్రత్యేక జిల్లాజమీన్ రైతు మహాజనసభను జరుపక, కోటిపల్లిలో జరుగనున్న జిల్లారైతు మహాసభకు హాజరై జిల్లాయందలి జమీన్ రైతుల సమస్యలనుకూడ చర్చించి పనిచేయు యొక జిల్లారైతుసంఘాన్ని స్థాపించుట మంచిది.

రేపు ఏప్రియల్ నెల 4 వ తేదీ జగ్గంపేటలోగాక, పెద్దాపురంలో జమీను రైతు మహాజనసభకు ఒక ఆహ్వానసంఘం ఎన్నుకొని 14 వ తేదీని పెద్దాపురంలోనే మహాజనసభను జరుపుటకు నిశ్చయించినట్లు, యిద్దరు పెద్దాపురం తాలూకా రైతులు చెప్పేయున్నారు. 14వ తేదీనే కోటిపల్లిలోగూడ రైతుమహాజనసభ జరుగబోతోంది. ఒకే జిల్లాలో యున్న రైతుల సమస్యలుగురించి ఆలోచించుటకు రెండు వేరువేరు స్థలములలో ఒకేతేదీని సభలు జరుపుట రైతు ఉద్యమమునకు ఏమాత్రము అభివృద్ధిదాయకముగాదు. కనుక ఈ జిల్లాయందలి రైతు సోదరులు సోషలిస్టులుగాని కాంగ్రెసేతరులుగాని, కాంగ్రెస్‌వారుగాని రేపు 14 వ తేదీని కోటపల్లిలో జరుగబోవు రైతు సమావేశమునకై హాజరై చర్చలలో పాల్గొని జిల్లాయందలి రైతు యుద్యమమును బలపరచ గోరుచున్నాను. మనజిల్లాలో రైతుయుద్యమము బాల్యావస్థ యందున్నది. అప్పుడే దీనిని చీల్చి విడగొట్టుట భావ్యముగాదు.

— తంగెళ్లపాటి సత్యనారాయణ
కార్యదర్శి, తూర్పుగోదావరిజిల్లా
కాంగ్రెసు సోషలిస్టుపార్టీ.

జమీన్ రైతుల అవసరాలు

ప్రజాప్రతినిధులగు శాసనసభ్యుల కర్తవ్యము.

రైతుల ఓటుచే శాసనసభ నలంకరించబోవు చున్న సభ్యులు యీ క్రిందవివరింపబడిన కొన్ని సవరణలను చట్టమునందు గావించ ప్రయత్నించవలెను. అకోర్కెలు విపరీతమైనవికావు. అన్యసామాన్యమై ప్రతివారును అంగీకరింపతగినవి. ముఖ్యముగ జమీందారీ ప్రాంతములనుండు జమీన్ రైతుల ఓట్లచే వెళ్లినసభ్యులు ఎక్కువ శ్రద్ధకలిగి పనిచేయవలెనుగాక.

(1) ఎస్టేటుల్యాండాక్టు ప్యాసగుటకుముందుగాని, తరువాతగాని రైతులు తమ స్వంతద్రవ్యముతో బావులు త్రవ్వించుకొని పరమ్మతులు రైతులె చేయించుకొని నీటిఆధారం చేసుకున్న భూములకు ములంకిస్తుగాని పైరువారి కిస్తుగాని వసూలు చేసుకొనుటకు జమీందార్లకు హక్కుండకూడదు.

(2) రైతులకు అనాదినుంచి హక్కుగల గ్రామవిడిపొలములలో పశువుల మేపుకొనుట కున్నూ, కంప, కట్టె వగైరా స్వంతఉపయోగమునకు ఉచితంగా తెచ్చుకొనుటకు రైతులకు హక్కుండవలెను.

(3) చెరువులమరమ్మతు విషయమై అయకట్టు మాగాణి కిస్తులోనుంచి 1/4 భాగం నిల్వవుంచి గవర్నమెంటు ఇంజనీరువారి రిపోర్టుమీద మరమ్మతులు చేయించవలెను.

(4) రైతు కుంటు కనీసము 2 యకరములు మాగాణి భూమిన్ని, 5 యకరముల మెట్టభూములున్ను, ఏలాటి ఋణమునకుగాని, పరాధీనమునకుగాని, దానధర్మములకుగాని, చెల్లగూడదు.

(5) శిస్తు బాకీలకు భూమిమీదనే పోవలెను గాని, యితరఆస్తిపై చర్యతీసికొనకూడదు.

(6) జమీందార్లచేయు ఋణములకు వారి ఆస్తులు జవాబుదారీగా వుండవలెను. ఈవిషయమున రైతుకును జమీందారునకును వ్యత్యాసముండ కూడదు. —ఒక రైతు

ఉత్తర బంగారు కవచము

మహాశక్తి పూజకొరకై రు.3-0-0
తక్కువలేకుండ పంపవలెను.

లక్షలాదిగా చెల్లించినను చెరకని కోరికలు నెరవేరగలవు. కినిఫలితమును పొందుటకు ఏమాత్రం కష్టపడనవసరము లేదు. ఇది "వశీకరణమంత్రము" అప్రయత్నముగా ఫలితమిచ్చును. ఏ స్త్రీని కోరుచుంటివో ఆస్త్రీ ఎంత కఠినమనస్సు కలిగియున్నప్పటికిన్నీ నీవు కవచము ధరించిన నీయందుకోరికగల్గి నీతో ఎల్లప్పుడూ వుండుటకిచ్చగించును. నిరుద్యోగులకు చేతనాభివృద్ధిని కలుగజేయును. పరీక్షలు, వ్యాపారము, వ్యాజ్యాదులు, లాటరీపందెముల యందునీకు జయముసమకూర్చును. మరియు నీకురానున్న కష్టములను తొలగించి దుష్టగ్రహబాధ నివారణ గావించును.

పండిట్. ఆర్యవైద్యాశ్రమం,
నాగవళీనదీతీరం, చికాకోల్.
Free Book-let on application

కొక్కోకము

స్త్రీ పురుష రహస్యములు 64 చిత్రపటములతో 230 పేజీలుగల పుస్తకము ధర రూ 1-0-0 పోస్టు ఖర్చులు. 0-5-0 ఇందులో స్త్రీ పురుష శృంగార రహస్యములు, కామశాస్త్ర మర్మములు గలవు.

ముద్దుల మర్మములు

పడకటింటి ముచ్చటలు, రతి సంబంధమయిన అనేక మర్మవిషయము లిందు గలవు. 8 పటములతో 140 పేజీలు గల పెద్దపుస్తకము. ధర రూ 0-8-0 పోస్టు ఖర్చులు 0-5-0. కొక్కోకము ముద్దుల మర్మములు ఒకేదఫా తెప్పించుకొనిన పోస్టు ఖర్చులతో 1-12-0

కుటుంబిని స్వబోధిని

కోట్లు, బ్లౌజులు, షర్టులు, జాకెట్టు కత్తిరించినట్లు క్రొత్తపద్ధతులు డ్రాయింగులలో గలదు, స్త్రీలు, పురుషులు, బాలికలు యీగ్రంధముచూచి సులభముగా నభ్యసింపదగినది, ధర రూ 0-10-0.

పోస్టు ఖర్చులు అణాలు 4.
మహారాజ పుస్తకశాల.
అరుణాచలమొదలివీధి 18 నెం, మద్రాసు.

యోగరత్నాకరము.

(అపూర్వ వైద్యగ్రంథము)

శ్రీ [illegible] ఆయుర్వేదభూషణ పండిత [illegible] శ్రీనివాసాచార్యుల గారిచే [illegible] ఆంధ్ర [illegible] [illegible]

[illegible]

[illegible]

(3-వ పేజీకొరవ)

చేయుటకై రైతులకు కొన్ని సదుపాయములు గావింపబడునని నేను తలచుచున్నాను. నిరంకుశాధికారులు అధికారమునందున్నప్పుడు ప్రజలకు ఏమాత్రము మేలు జరిగినను సంతసించెదము. కాంగ్రెసువారు అధికారపదవుల నంగీకరించనందున్న ప్రజలబాధలను కొంతవరకైనను తొలగింప ప్రభుత్వమువారు పూనుకొనినచో ఈ పరిణామమునకు కాంగ్రెసువారు సంతసించెదరు. కాని ఇంతమాత్రమునకే ప్రభుత్వమువారి హృదయము మారినదని ప్రజలు మోసపోరు. అధికారుల సద్భావము ఇందులకు కారణము కాదనియు కాంగ్రెసు సంస్థ బలమే ఇందులకు కారణమనియు ప్రజలు గుర్తెరుగగలరు. కాంగ్రెసుబలమును ఇంకను వృద్ధిచేసి జాతీయ గౌరవమును స్వాతంత్ర్యమును సంపాదింప ప్రజలు పూనుకొనెదరని విశ్వసించుచున్నాను."

వి. వి. శ్రీనివాసశాస్త్రిగారు ఆహ్వానము నిరాకరించుట.

రాజగోపాలాచారిగారు మంత్రివర్గ నియామకము నిరాకరించినతరువాత తాత్కాలిక మంత్రివర్గమును ఏర్పరచుటకై గవర్నరు ప్రయత్నములు గావించెను. ప్రప్రథమమున 27 తేది కోయంబత్తూరు యందుండిన లిబరల్ పార్టీ ప్రముఖుడగు గౌ॥ వి. యస్. శ్రీనివాస శాస్త్రి గారికి ఆహ్వానము పంపెను. శాస్త్రిగారు 28 తేదిన మద్రాసునకువచ్చి గవర్నరుగారిని దర్శించగా తాత్కాలిక మంత్రివర్గ నియామకము విషయమున తోడ్పడుమని గవర్నరుగారు కోరిరి. మిత్రులతో సంప్రతించి తననిర్ణయమును తెలిపెదనని శాస్త్రిగారు ఆలోచనచెప్పివచ్చిరి. సర్. పి. యస్. శివస్వామి అయ్యర్ జి. ఎ. నటేశన్, టి. ఆర్. వెంకట్రామ శాస్త్రిగారలతో శాస్త్రిగారు సంప్రతించి 29 తేది గవర్నరును సందర్శించి మంత్రివర్గనియామకము అంగీకరింపజాలనని తెలిపెను.

శాస్త్రిగారు నిరాకరించిన తరువాత గవర్నరుగారు సర్. కె. వి. రెడ్డినాయుడు గారిని ఆహ్వానించిరి. రెడ్డినాయుడుగారు ఆహ్వానమును అంగీకరించి మంత్రివర్గమును నియమించుటలో తోడ్పడెదమనిరి.

* * *

బొంబాయి

కాంగ్రెసునాయకుడు ఖేర్ గారు నిరాకరించుట

కాంగ్రెసుపార్టీ నాయకుడు బి. జి. ఖేర్ గారు గవర్నరుగారిచే ఆహ్వానింపబడి 25, 27 తేదీలయందు సందర్శించిరి. ప్రత్యేకాధికారముల విషయమై హామీయివ్వజాలనని గవర్నరు తెలుపుటచేత ఖేర్ గారు మంత్రుల నియామకము నిరాకరించిరి.

మస్లింలీగు పక్షమున దెహ్లావిగారు నిరాకరించుట

కాంగ్రెసునాయకుడు ఖేర్ గారు నిరాకరించినమీదట అసెంబ్లీలో కాంగ్రెసుపార్టీ తరువాత రెండవపార్టీయగు మస్లింలీగు పక్షమున ఎ. యం. కె. దెహ్లావిగారిని గవర్నరుగారాహ్వానించి మంత్రివర్గ నియామకము చేయుమనిరి. జిన్నాగారి సలహాయందు మస్లింలీగుసభ్యులు సమావేశమై మస్లింలీగుకు పర్యాప్తమగు మెజారిటీలేనందున మంత్రివర్గ నియామకము నిరాకరించవలెనని తీర్మానించిరి. ఈ తీర్మానానుసారము దెహ్లావిగారు గవర్నరుగారి ఆహ్వానము నిరాకరించిరి. కాని సంస్కరణలు అమలు పరచుటకు తోడ్పడెదమనిరి.

తరువాత అక్కడ సభ్యుడగు సర్. డి. బి. కూపరుగారిని మంత్రివర్గ నియామకము చేయుమని గవర్నరుగారు కోరిరి.

* * *

బీహారు

బీహారు రాష్ట్రములో కాంగ్రెసు నాయకుడు శ్రీకృష్ణసింహా గారు నిరాకరించినమీదట యిండిపెండెంటు మస్లింపార్టీ నాయకుడు మహమ్మద్ యూనస్ గారిని ఆహ్వానించిరి. యూనస్ గారి పార్టీ బలము 20 మంది.

* * *

మధ్యరాష్ట్రములు

కాంగ్రెసు నాయకుడు డాక్టరు ఖేరు గారు నిరాకరించినమీదట గవర్నరుగారు ఇ. రాఘవేంద్రరావుగారిని ఆహ్వానించిరి. వీరు మంత్రివర్గ నియామకమును ఏర్పరచ అంగీకరించిరి.

మాంత్రికుని దయ్యము హత మొనర్చుట.

లాహోరునకు సమీపమునవుండు మొగల్పురమను పూరిలో ఒక మనుష్యునకు చాలాకాలము నుండిదయ్యము పట్టియుండెను. ఆదయ్యమును పోగొట్టెదనని ఒక మాంత్రికుడు దయ్యము పట్టినవానిని ఒకగదిలోనికి తీసుకొనివెళ్లి తలుపులు వేసుకొనెను. వెంటనే ఆ దయ్యము ఆమహామ్మ తీయుని మీదికివచ్చి మాంత్రికుని గోళ్లతో గీచియు, పండ్లతో కొరికియు, హతమొనర్చెను. ఆబాధకు తాళజాలక మాంత్రికుడు కేకలు వేయగా ఇరుగుపొరుగు వారువచ్చి తలుపును పగులగొట్టి మాంత్రికుని ఆసుపత్రికి చేర్చిరి. వెంటనే అతను ఛనిపోయెను. దయ్యముపట్టినమనిషి అరెస్టుచేయబడెను. కొట్టులో జరిగిన సంగతేమియు తనకు తెలియదని అతను తెలిపెను.

బ్రిటిషువారి వాగ్దానములు వట్టిబూటకములు.

సర్దార్ పటేల్‌గారి ప్రకటనము -

కాంగ్రెసువారడిగిన వాగ్దానములను గవర్నరులు నిరాకరించిన విషయమై యడుగగా కాంగ్రెసు పార్లమెంటరీపద్ధ కమిటీ అధ్యక్షుడగు సర్దార్ వల్లభాయి పటేలుగారీ క్రిందివిధముగా చెప్పిరి-

బ్రిటిష్ రాజకీయవేత్తలు అనేకసార్లు గావించిన వాగ్దానములను కాంగ్రెసువారు యిప్పుడు పరీక్షింపగా నవియెప్పటివలెనే వట్టిబూటకములని మరియొకసారి స్పష్టమైనది. నూతనముగా నిర్మింపబడిన ప్రజాప్రతినిధి ప్రభుత్వము వట్టిబూటకమని ప్రపంచమునకు తెలిసిపోయినది. ఎక్కువమంది ప్రజల ప్రతినిధుల కాని వారినుండి మంత్రివర్గములను నిర్మించుటకిప్పుడు తీవ్రప్రయత్నములు జరుపబడును. భారతదేశప్రజలు బాగుగా మేలుకొనియేయున్నారు. ఆత్మగౌరవము కలవాడెవ్వడును వివేకశూన్యుడై మంత్రివర్గమును నిర్మింప నంగీకరింపకుండుగాక అని నేను కోరుచున్నాను. మనలను అణచిపెట్టుటకు స్థిరసంకల్పులై యున్న విదేశ ప్రభుత్వమునకెవ్వరును ఏజంటుగానుండి సహాయము చేయరాదు. ఇట్టి ఏజంట్ల తోడ్పాటు లేకుండ గవర్నరులు పరిపాలనమును స్వయముగా చేయనిండు.

కేవల ప్రభుదర్శనమున గాని ఊరేగింపులలో గాని యెవరికి తోచినట్లు వారు కేకలు వేయరాదనియు, వారిసంతోషమును వెలిబుచ్చుటకు అందరును ఒకేవిధమైన కేక వేయవలెననియు కోరబడెను.

సహకార సంస్థలు రాష్ట్రముల బ్యాంకీలు

స్థాయిసంఘముల సమిష్టి సమావేశము

రామదాసుపంతులుగారి అధ్యక్షోపన్యాసం


అఖిలభారత సహకారసంస్థల సమితియొక్కయు, ఇండియను ప్రొవిన్షియలు బ్యాంకీల సంఘముయొక్కయు స్థాయిసంఘముల సమిష్టిసమావేశము 27 తేది ఢిల్లీలో గౌ॥ వి. రామదాసు పంతులుగారి అధ్యక్షత జరిగినది. పంతులు ఈ క్రిందివిధమున ఉపన్యసించిరి:—

రాష్ట్రీయ స్వాతంత్ర్యమువల్ల సహకారోద్యమము వృద్ధిగాంచగలదని నమ్ముచున్నాను. ఇంతవరకు ధనసహాయములేనందువల్ల ఈ ఉద్యమము సంపూర్ణాభివృద్ధి చెందలేదు. నూతన సంస్కరణములు అమలునకు వచ్చిన పిమ్మట ఈ చిక్కు తొలగి పోవునని నమ్ముచున్నాను. రాష్ట్రీయ విషయములందు స్వాతంత్ర్యమనుభవించు క్రొత్త రాష్ట్రీయ ప్రభుత్వములు ఈ క్రింది సూచనలను అమలునందుంచెదరని నమ్ముచున్నాను. తక్కువ భూమిగల రైతులు చెల్లింపవలసిన పన్నులను తగ్గించి భూమివల్ల ఎక్కువ ఆదాయము వచ్చు రైతులు చెల్లింపవలసిన పన్నులను అధికముచేయుట ఎక్కువ ఆదాయము పొందువారు చెల్లింపవలసిన పన్ను రేటును అధికముచేయుట అవసరము. 2000 రూప్యముల కన్న తక్కువ ఆదాయము పొందువారు పన్ను చెల్లింప నక్కరలేకుండ చేయవలెను. వ్యవసాయ సమస్యల గురించి విచారణ సలుప నియమింపబడిన రాయలు కమీషనువారు సెంట్రలు బ్యాంకింగు ఎన్క్వయిరీ కమిటీవారు గావించిన సూచనల ననుసరించి రైతుల ఋణబాధను తగ్గించుటకై తగు ప్రయత్నములను గావింపవలెను. సహకార ఉద్యమమును వృద్ధిచేయుటకై సహకార సంస్థలకు సంబంధించిన శాసనములను సవరించుట అవసరము.

1 వ తేది హర్తాలు జరుపవలెను

ప్రజాభిప్రాయము ప్రకటించుటకు అదొక్కటే న్యాయమగు మార్గము.

జవహరిలాలుగారి ప్రకటన.



కాంగ్రెస్ వారు మంత్రివర్గములను నిర్మించుట అసంభవమని యిటీవల జరిగిన పరివర్తనవలన స్పష్టమగుచున్నది. కాంగ్రెసువారి పక్షమున కోరబడిన సరియగు కోర్కెలుగూడ గవర్నరులచే నిరాకరింపబడినవి. గవర్నరుల ప్రత్యేకాధికారముల ప్రాపుచే ఏర్పరుపబడిన మైనారిటీ మంత్రివర్గములను త్వరలోనే మనము చూడగలము. ఇట్లు జరుగుట తగియేయున్నది. ఎంతేనగా అంధులకుగూడ జాడలగు విధమున నూతన రాజ్యాంగ విధానముయొక్క స్వరూపము బట్టబయలగుచున్నది. రాష్ట్రములలో ప్రజాప్రతినిధి ప్రభుత్వవిధానము అమలుచేయబడనున్నది. ఈరాజ్యాంగవిధానము నిజముగా ఫాసిస్టు విధానమని చెప్పదగును. అధికారమంతయు గవర్నరులలోను, గవర్నరు జనరలులోను కేంద్రీకరింపబడుచున్నది. భారతదేశమునందలి బ్రిటిష్ ప్రభుత్వముయొక్క ఫాసిస్టు స్వరూపము యీ ఆక్టునందు స్పష్టమగుచున్నది. ఫెడరల్ స్కీము అమలులోనికి వచ్చినతర్వాత ఫాసిస్టు ప్రభుత్వ నిర్మాణ సంకల్పము పూర్తియగును. ఇప్పుడు పైముసుగు తొలగింపబడినది. లోపలివికార, వికృత స్వరూపము బయటికి స్పష్టముగా తెలియుచున్నది. ఎట్లు జరిగినను మనము సంతృప్తులమై యుండెడివారమే. ఇప్పుడు జరిగిన పర్యవసానమునకుగూడ మనము సంతృప్తులముగానున్నాము. కాంగ్రెసుపాలసీ స్పష్టముగా, నిర్ద్వంద్వముగా నిర్వచింపబడియే యున్నది. దానిని మనమందరము అనుసరింపవలెను. నూతన రాజ్యాంగ విధానముతోడను నూతన ఇండియా శాసనముతోడను మనముపోరాడి అంతముచేసెదము. ఈ పర్యవసానము చేకూరుటకై మనమందరము ఐకమత్యముతో పనిచేసెదముగాక! మొదటి ప్రతిఘటనము ఏప్రెలు 1 వ తారీఖున నొనర్పవలెను. కావున ఏప్రెల్ 1 వ తారీఖు నందరును జ్ఞాపకముంచుకొనుడు.

జ్యోతిష్యము.

(స్థాపితము 1920 సం॥ర)

మహాశయులారా!

నేను క్రొత్తగా మెస్మరిజం పనులుబట్టిన్ని కొన్ని జ్యోతిష్యపు గ్రంథములు బట్టిన్ని, తన పేరునుబట్టిన్ని, తన జాతకములో తను పుట్టిన తారీఖు, తిథి, నక్షత్రం, లగ్నం, పాదం, ఆయుస్సు, గృహసంబంధంలో కొన్ని సంగతులు, కళత్రములు, సంతానములు, ధన భూలాభములు గ్రహచక్రం, లోగడ జరిగిన సంగతులు రాబోవు సంగతులు, దశ అంతర్దశ గ్రహాలు, లాభనష్టములు, యింకా అనేక సంగతులతో గ్యారంటీగా తయారుచేసి తన జాతకము వి. పి. పి. గా పంపగలను. ముందుగా ఒక జాతకము వి. పి. పి. ద్వారాగా తెప్పించి సాక్షులాలు చూడుడు.

1. పుట్టిన తారీఖు మొదలుకొని వయస్సు వరకు ప్రతిసంవత్సర ఫలాఫలితములు వ్రాయుటకు:— ... ... రు 4—8—0.

కొర్లాం చంద్రశేఖరం సిద్ధాంతి
గట్టినాపడా.
గంజాంజిల్లా, (B. N. Ry)

జమీన్ రైతు-ఉగాదిసంచిక.

వ్యాసకర్తలకు

జమీన్ రైతు ఉగాదిసంచిక ఏప్రెలు 12 వ తేది ప్రకటింపబడును. వ్యాసకర్తలు వ్యాసములు చేయుటకు ఆఖరు 5 తేదిలోగా చేరవలెను. 1 వ తేది నుండి పని ప్రారంభమైనది. ఆయాజిల్లా రైతునాయకుల ఫోటోలుగూడా పంపవలెను. వ్యాసములు దీర్ఘముగాకుండ వుండవలెను.

—సంపాదకుడు.

ఏజంట్లకు

జమీన్ రైతు ఉగాది సంచిక డెమ్మీ సైజు 32 పేజీలుండును. ప్రత్యేక వ్యాసములు, పాటలు, కవులు, ముఖ్యముగు ఫొటోలుండును. వెల 0 1 0 లు. ఏజెంట్లు తమకెన్ని కాపీలు కావలసినదిన్నీ ఏప్రెలు 5 తేదినాటికి తెలుపవలెను. డిపాజిటు పంపిన ఏజెంట్లకు మాత్రమే ప్రతులు పంపబడును. ఇన్ని టికి చాలామటుకు ఆర్డర్లు పూర్తియైనవి.

వివరములకు—

—మేనేజరు,

జమీన్ రైతు, నెల్లూరు.

చందాదారులకు

9 తేది పత్రిక వెలువడదు. 12 తేది ఉగాది సంచిక వెలుపడును.

జమీన్‌రైతు

2—4—37

నూతన ఇండియాచట్టము భగ్నమైనది

దేశములో ప్రజాపక్షమని చెప్పుకొనగలుగు భాగ్యము అధికారము కాంగ్రెసు పార్టీకి తప్ప మరేపార్టీకి లేదని ప్రభుత్వముకూడ ఒప్పుకొన్నది. వీరి సహకారము సానుభూతిలేక చక్రవర్తి గవర్నమెంటు హిందూదేశమున సాగిపోదని వివిధరాష్ట్రముల గవర్నరులు కాంగ్రెసు పార్టీనాయకులు, ప్రతిపక్షులు ఇచ్చిన అభిప్రాయముల వల్లనే స్పష్టమైనది. ఇదివరలో గవర్నరుగానున్న సర్ప్రగెంట్ రాఘవేంద్రరావుగారు సంయుక్తరాష్ట్రముల ముఖ్యమంత్రిత్వమును అంగీకరిస్తూ "నామంత్రివర్గము కాంగ్రెసు కడకు అనుకొన్నంతవరకు జరిగింది. ఏప్రెల్ 1 వ తేదీన అమల్లోకి రావలసిన ఇండియాచట్టము నిజముగ భగ్నమైపోవుటకు ఆరోజు కూడవలసిన నూతన శాసనసభ సమావేశము కాకపోవుటయే ప్రబలమైన నిదర్శనము. పార్టీవారు వచ్చువరకు నిండి ప్రజల పక్షమున మాట్లాడగల కాంగ్రెసువారు మంత్రులగుటకు సమ్మతించగానే వారికి వదలుకోగలరని' మొన్ననే చెప్పియుండిరి.

మద్రాసు గవర్నరుగానుండిన రెడ్డి నాయుడుగారు కూడ అట్టి విధేయతనే కాంగ్రెసుపట్ల చూపించిరి. హిందూదేశమందు మెయిలువంటి ఆంగ్ల పత్రికలు గాని ఇంగ్లండునందలి ప్రభుత్వపత్రికలు గాని ఇట్టి గౌరవమునే కాంగ్రెసుపై చూపుచు ఆ పార్టీవారు పరిపాలనా బాధ్యత వహించు అదృష్టము దేశానికి లాభింపవలెనని చింతిల్లెను. కడకు రాజకీయ వయోవృద్ధాప్యములో సర్కారువారి గొప్ప ఉద్యోగాలంతా గుత్తకు తీసుకున్న గౌరవనీయులగు శ్రీనివాస శాస్త్రిగారు కూడ "అర్థము కదలీకదలక మధురములగు మాటలాడు" మామూలు పక్కని వదలిపెట్టి కాంగ్రెసు పార్టీ కోర్కెను నిరసించిన ప్రభుత్వము పడగలపాట్లును రానున్న ప్రపంచ యుద్ధమునందు ఇండియా ఇంగ్లండుమెడల మోపబోవు నిరాదరణయే విస్పష్టము చేయగలదని బెదిరించినాడు. ఎన్నికలలో కల్గిన అఖండవిజయమువల్ల కాంగ్రెసుప్రతిష్ట వేయిరెట్లు అధికమైనదనుటకు ఇంతకన్న గొప్ప నిదర్శనము మరేమున్నది?

ప్రభుత్వముయొక్క దీనావస్థ ఇంతటితో ఆగలేదు. ప్రభుత్వముచే వివిధ రాష్ట్రములందు ఆహ్వానింపబడిన శ్రీనివాసశాస్త్రి, ఢెల్వీ, కుయ్యూము ఇతర పార్టీ నాయకులనేకులు తమ యసమర్థతని వెలిబుచ్చి వెనకడుగువేసిరి. మత ద్వేషాలను రెచ్చగొట్టి సర్కారువారి ఎంగిలిమెతుకులకు అఱ్ఱులు చాచవలెననెడు జిన్నాగారి గౌరవహీనమైన ప్రబోధాన్నిగూడ ప్రజలు ఆలకించలేదు. కడకు మళ్లీ గాంధిగారే ప్రభుత్వానికిగూడ శరణ్యమైనారు. ఢిల్లీ విలేఖరి వ్రాసిన దాన్నిబట్టి చూడగా మొన్నటి గాంధిగారి స్టేటుమెంటు ప్రభుత్వానికి అంగీకారంగా నున్నదనియు గవర్నరుల కాంగ్రెసు నాయకుల సమావేశాలను ఒక్కరోజు ముందైనను ఈ ప్రకటన వచ్చియుండిన మొదల గవర్నరులు కాంగ్రెసు నాయకుల షరత్తును అంగీకరించి యుండురనియు నితడు వ్రాసెను. ప్రభుత్వవైఖరిని చిత్రించుచుండు మెయిలుపత్రిక త్వరలో గాంధి వైస్రాయాల అంతరంగిక సంభాషణలు జరుగుట మంచిదనియు ఈ విషమసమస్య ఇరువురికి తృప్తికరముగ పరిష్కారమగుట శ్రేయస్కరమనియు సూచించెను. ఇంతేకాక బొంబాయి, మద్రాసు గవర్నరులుకూడ పై విషమస్థితి గల్గినందుకు చింతిల్లుచు తమ ప్రకటనలందు కాంగ్రెసు పార్టీతో సఖ్యమును గోరు ఆతురతనే కనుబరచిరి. గాంధిగారు ఇదివరలోను ఇప్పుడు చెప్పిన భావములందు ఎట్టిభేదమునుమాకు కానుపించక పోయినను ఈ సాకును పురస్కరించుకొనియైన ప్రభుత్వము సరియైన దారికివచ్చినమెడల సంతోషించని వారుండరు. అట్టి పరిస్థితు లేర్పడినపుడు పిలిచి పిలువకమునుపే అందని ద్రాక్షపండ్లకు అఱ్ఱులుచాచిన రెడ్డినాయుడు వంటివారి గతి యేమగునో?

ఇంతకు కాంగ్రెసువారు కోరిన మరత్తునందు వింతయేమున్నది? రౌండు టేబిల్ సమావేశాల్లో "చీటికి మాటికి మంత్రివర్గమును ఎదిరించము, రాజ్యాంగము జరుగదని తోచిన విషమ పరిస్థితులందు తప్ప మిగత విషయములలో మంత్రుల సలహాలను మన్నించెదమని" నోటిమాటలుగా బ్రిటిషు మంత్రులు చెప్పిన మాటలను మరొక్కసారి ముఖాముఖిగా కాంగ్రెసు నాయకులతో గవర్నర్లు పెద్దమనుష్యులు ఏర్పాట్లుచేసుకొన్నట్లు నమ్మబలుకవలెననియే గాంధిగారి సూచన. ఇదే కాంగ్రెసువారి షరత్తు. ఇదే చట్టంలోగూడ ఉండేది. దీనికి అభ్యంతరం లేదనే ఇంగ్లండులో రాజనీతి నిపుణులు తాచెప్పింది. ఇట్టిస్థితిలో హస్తభీతి ఆకువలె ఇండియా ప్రభుత్వము అనవసరమైన భీతిని చెందుట ఆటకాయతనాన్ని చూపించునేగాని బాధ్యత గుర్తెరింగిన దూరదృష్టిని కనుబరచుట లేదనుటలో అతిశయోక్తి లేదు.

సమయాన్ని కనిపెట్టి గౌరవముగా లొంగిపోవుట ఎట్టిదో ఎన్నడు ఎరుగని ఇంగ్లండు నేడుమాత్రము వేరుమార్గాన్ని అవలంబించునా?

ఇట్టి రాజీ జరుగనిచో కాంగ్రెసువారి కర్తవ్యమేమి? సుప్రసిద్ధ సోషలిస్టు నాయకుడగు ఎమ్. ఎన్. రాయి చెప్పినట్లు నూతన శాసన సభ్యులందరు రాజీనామాయిచ్చి మరల ఎన్నికలు జరిపించునట్లు సర్కారును నిర్బంధింపవలెనా? లేక రాజగోపాలాచార్యులు కోరినట్లు ఖద్దరు ప్రచారములో నిమగ్నులైపోవలెనా? లేక కాంగ్రెసు సోషలిష్టుల మాట చొప్పున జనసామాన్యంతో కాంగ్రెసు లీనముకాగల కార్మిక కర్షక ప్రచారంలో మునిగిపోయి ఈ బూటకపు శాసనసభల నిరర్థకతను ఇంకను విశదపరిచి ప్రభుత్వాన్ని స్వబలముచే లొంగ దీసుకొనగల సంఘశక్తిని లేవదీయవలయునా? లేక మద్రాసులోవలె సభలను అసలే 6 నెలలవరకు పిలువకపోతేయేమిచేయవలయును అను ప్రశ్నలు ప్రతివారి హృదయములను కలవరపరచుచున్నవి. త్వరలో భారత కాంగ్రెసు సంఘమువారు సమావేశమై దేశానికి తగినకార్యక్రమాన్ని నిర్ణయించగలరని ఆశించెదము.

మంత్రి పదవులు



కాంగ్రెసుపార్టీనాయకుడు రాజగోపాలాచారిగారిని పిలిస్తే హామీ యిస్తేగాని మాకొద్దన్నాడు—
శ్రీనివాసశాస్త్రిగార్ని పిలిస్తే ఓయబ్బో! నావల్లకాదన్నాడు—
రెడ్డినాయుడుగారో? దాని కేంకోరవ నేనుండగానన్నాడు—

కొత్తచట్టంలో మంత్రులు - గవర్నరులు

ఏప్రెల 1 వ తేదీనుండి అమలునకువచ్చిన కొత్తచట్టంలో మంత్రులకును గవర్నరులకును గల సంబంధమునుగురించి ప్రొఫెసర్ కే. టి. షా. గారు తన "రాష్ట్రీయస్వాతంత్ర్య" గ్రంథంలో క్రిందివిధంగావ్రాశారు

మంత్రులు తోలుబొమ్మలు.

చట్టంప్రకారం గవర్నరుగారు యిష్టపడితే మంత్రులు కేవలం తోలుబొమ్మ లవుతారు. ప్రతి కార్యానికి కడాపటి నిశ్చయానికి వచ్చేవారు గవర్నరే. ఆయనే చక్రవర్తిగారి ప్రతినిధిగా గవర్నమెంటును తన చేతులలో నడుపుతాడు. అనేక విషయాల్లో అతడు మంత్రులను సలహాలు కూడ నడుగనక్కరలేదు. అడిగినప్పటికైనా దాని నతడు పాటింపనక్కరలేదు. ఇంకకొన్ని విషయాల్లో మంత్రులకు కొన్నివిషయాలు చెప్పకుండానే "వాటిమీద ఆధారపడి ప్రవర్తించినా" ననవచ్చు.

మంత్రివర్గము.

చట్టంలో మంత్రులకూటము సంగతి చెప్పియున్నారు. గాని ప్రధానామాత్యుడితోటి మంత్రి వర్గముమాట యెత్తలేదు. మంత్రులకూటం అని యేమన్న దంటే గవర్నరుగారికి వారు కార్యాలు నిర్వహించడంలో సహాయం జేయడమున్నూ సలహా నిచ్చుటయున్నూనట.

ఈమంత్రికూటు సమావేశాల్లో యిష్టము వచ్చినపుడల్లా గవర్నరు అధ్యక్షత వహించవచ్చు. ఈ హక్కు నిజంగా స్వతంత్రము కలిగిన పరిపాలనలలో ప్రధానామాత్యుడిది.

చట్టప్రకారం గవర్నరుగారికున్న యీ సలహాదారుల పనికి చుట్టూ కచ్చితీవేసి బిగించినట్లున్నది. భారతీయులకు ఆర్థికస్వాతంత్రం రావడానికోపరంగాని రాజకీయంగా ముక్తి కలగడానికిగాని చేసే ప్రయత్నాన్ని ఫలకారి అగునట్లుగా జేయడానికి వీలే లేదు.

చట్టంప్రకారం గవర్నరు తన యిచ్ఛాధీనం చేయతగిన కార్యాల్లోగూడా గవర్నరుగారు మంత్రుల సలహా నడగడానికి అడ్డుయేమీలేదు. అంటే, ఆయన ఆసలహా నడిగితే అడగవచ్చు, లేకుంటే మానవచ్చు.

స్వనిర్ణయం.

అవసర సందర్భాలకొరకు విశేషసందర్భాలకు వేరేఅధికారములు గవర్నరుగారికిఉన్నవి. అందులో గవర్నరుగారికి కడపటిహక్కు తనయిష్టము వచ్చినట్లు అతడు చట్టములను నిర్మించవచ్చును. ఇవిగాక గవర్నరుకున్న సాధారణ అధికారాలు రెండు రకములు.

1. అతను కొన్ని విషయములలో తన ఇచ్ఛమీదనే ప్రవర్తించవలెను. అనగా వీనిలో మంత్రులను సలహా నడుగరాదు.

2. వీనిలో అతడు స్వయంనిర్ణయముపై నాధారపడవలెను. అనగా మంత్రులసలహానడిగి తర్వాత ఆ సలహాను స్వీకరించడమా లేక మానడమాయని తానే నిర్ణయించుకోవలెను.

ఇది తమాషాయో లేక దగలబాజో గాని మంత్రులసలహా జరిగియే తీరవలసినటువంటి కార్యాలుమాత్రము లేవు.

నిజ్జేత.

గవర్నరుకి యే అధికారాలున్నాయి? ఎందరకు? అనే విషయము తెగాడా వచ్చినా నిర్ణయము అతనిదే. యేకోర్టువారిది గాదు. కనుక ఏ విషయములోనైనా మంత్రుల సలహాపై పనిచేయవలెనా లేక వారినడిగి స్వనిర్ణయముపై పనిచేయవలెనా లేక కేవలము తనయిచ్ఛపైనే అనగా మంత్రుల నడుగకనే పనిచేయవలెనా అనిచిక్కువస్తే తననిర్ణయమే దానిలో తుదిమాట.

ఈ పద్మవ్యూహమును కాంగ్రెసు మంత్రులు సరియైన సంప్రదాయము ఏర్పరచుకొని భేదించుకోవలెనా? ఇంకోవిధముగా చెపితే మంత్రుల సలహాప్రకారమే గవర్నరు పాలించవలసిందేగాని తన నిర్ణయములపైన స్వేచ్ఛపైన ఆధారపడకూడదని తీర్మానముగావలె.

మంత్రుల కూటములే వ్యవహారములలో పరిపాలకవర్గము అయ్యేటట్టు చూడవలె. అందరు ఒకటిగా చేరి పనిచేసి ఒక్కమాటే పలికేటట్టు ఐక్యమును సృజించుకోవలెను. ఆ మాట చెప్పవలసినది ఆ మంత్రివర్గము నాయకుడు. గరంతరము బాధ్యతాయుత మగు ప్రభుత్వములలో సంప్రదాయానుసారము ప్రధానమంత్రులకుండే అధికారములన్ని తన హస్తగతము అయ్యేటట్టు చూచుకోవలె.

జాబులు

ఈక్రింది వ్యాసాన్ని జమీన్ రైతు పత్రికలో ప్రకటించ కోరుచున్నాను.

దోర్నాదులరోడ్డు 14 మైళ్లు 1 ఫర్లాంగులో అక్వెడక్టుకట్టుటకు ప్రయత్నించి పనిచేయుచుండే తూము కట్టవలసిన అవసరములేదనిన్నీ వ్యర్థముగా జిల్లాబోర్డుకు నష్టమనిన్నీ వుత్తరకాలములో వ్యర్థముగా రిపేర్లకుగూడా ఖర్చుఅగుననిన్నీ డిస్ట్రిక్టుబోర్డు మెంబరుగారైన మేనకూరు బలరామిరెడ్డిగారు తే 19-3-37ది బోర్డుమీటింగులో ఈక్రింద వ్రాసియుండే కారణములనుబట్టి ఆక్షేపించినారే గాని వారిస్వార్థము నిమిత్తమై యితరులకు నష్టము కలుగచేయవలెనను దురుద్దేశ్యముతో ఆక్షేపించినవారుగారు.

దోర్నాదులరోడ్డు 14 మైళ్లు 1 ఫర్లాంగులో రోడ్డు డామును వర్షపునీరుపోవుటకు ఏర్పాటు చేసియుండినారు. దువ్వూరుగ్రామములోకి పోవు డొంకకు చీలురోడ్డు వేసినపిదప సదరువర్షపునీరు తూర్పుగాపోవుటకు తూము కట్టనందున, ఇదిన్నీగాక సదరువర్షపునీరు పోవుటకు దోర్నాదుల రోడ్డు 14 మైలు 3-4 ఫర్లాంగులలో ఒకతూమున్నూ 6 ఫర్లాంగులో ఒకతూమున్నూ 13 మైలు 2 ఫర్లాంగులో ఒకతూమున్నూ 5-6 ఫర్లాంగులలో మరియొకతూమున్నూ కట్టి వసతిచేసియుండుటచేతను దక్షిణభాగాన 3 ఫర్లాంగులో ఒక సైఫన్‌తూము కట్టియుండుటచేత సదరువర్షపునీరు పైతూములగుండా చాలాకాలముగా ధారాళముగా పోవుచుండుటచేత ఇతరులకు ఎట్టి నష్టకష్టములు ముసకవల్ల లేకపోవుటచేత చాలాకాలముక్రిందటనే సదరురోడ్డు డామును రోడ్డు మట్టము చేసినారు.

14 మైలు 3-4 ఫర్లాంగులలోయుండే అక్వెడలోకి నీళ్లువచ్చేభాగము ఇరుప్రక్కల రైతులు మట్టిని చాలాకాలము క్రిందట చదరముగాపోసి పూడ్చియున్నను ఇప్పటివరకు ఏ కంప్లెయింటు లేకనే ధారాళముగా వర్షపునీరు పోవుచునేయున్నది. 1936 సం॥ నవంబరులో కురిసిన అతివర్షమువలె యిదివరకుకూడా మన అనుభవములో అప్పుడప్పుడు కురియుచుండినవి. అప్పట్లో ఈ దువ్వూరు మాలలయిండ్లకు మునకతగిలి కష్టములు కలిగినట్లు ఏ వార్తాపత్రికవల్లగాని ఏ రిపోర్టువల్లగాని చూచినదిగాని విన్నదిగాని ఎప్పుడైననులేదు.

దువ్వూరు బ్రాంచిరోడ్డులో తిరిగి యిటీవల కట్టిన అక్వెడ సకాలములో పనిపూర్తిచేసి యున్నయెడల ఈ నవంబరు 1936 లో కురిసిన వర్షమువల్ల దువ్వూరు మాలవాడకు ఏలాటి సంకటము కలిగియుండదు. సకాలములో పనిజేయనందున సదరు అక్వెడపని చేయుచు, గుత్తేదారుచేసిన మట్టి సామానులు వగైరాలు సదరు కాలవలో అడ్డముగానున్నందున సదరు గ్రామములోకి పోవుటకు సదరు కాలవలో పెండకరీగా మట్టిరోడ్డు వేసియున్నందువలన వర్షపునీరు తూర్పుగాపోవుటకు మార్గములేక పోవుటచేత అచ్చట తొట్టికట్టిగిలియున్నందున మాలవాడలోని యిండ్లకు నష్టము కలుగునని 14 మైలు 1 ఫర్లాంగులో రోడ్డును తెగగొట్టి నీళ్ల అపాయములేకుండా చేసుకొనిన విషయమును మరుగుపరచి కైవికముగా ఆ కమానులోవున్న మట్టి కొట్టుకొని పోయినందున ఇండ్లలోని వెల్లువ తగ్గినదని 25-3-37 తేది 'ప్రజాసేవ' పత్రికలో దువ్వూరు రైతులు హరిజనులు పేర వ్రాసిన వ్యాసము చూడగా చాలా చిత్రముగానున్నది.

మరియు సదరు వ్యాసములో మేనకూరు బలరామిరెడ్డిగారి భూములకు నీరు తీసుకొనిపోవు నిమిత్తమై ఈ తూమును కట్టకుండా చేయవలెననే మనతో కుట్రపన్ని బోర్డుమెంబర్లు అందరు తన మాటను నమ్మెదరని ఊహించి ఎక్జిక్యూటును ఆక్షేపించినట్లు మొదలగు సంగతులు వ్రాసియున్నారు. వర్షాకాలములో నీళ్లతో ఎవరికి అవసరముండదు. అట్టిసమయములో మేనకూరు బలరామిరెడ్డిగారుగాని ఇతరులుగాని ఈనీళ్లను దొంగతూముగుండా వాగమాంబాపురము తీసుకొనిపోవలసిన అవసరము ఏమియులేదు. నీళ్ల అరదట్ల సమయములో ప్రస్తావన దోర్నాదుల రోడ్డులో కనుపరచివున్న 4 తూములకు పై భాగములో నీరు అడ్డగించినయెడల అధనమై క్రిందికి నీళ్లు పోవుటకు ఏమాత్రము అవకాశము వుండదు.

వ్యక్తిమీద దోషారోపణ చేయవలెనను తెపముతో అసత్యప్రచారము చేయగలందులకై వ్రాయబడినదనిన అతిశయోక్తి కాదు.

ఆ వాగమాంబాపురం కాలవక్రింద మేనకూరు బలరామిరెడ్డిగారికి ఒక్కరికే కాదు నీరుపారునది. 4 గ్రామములకు 1400 ఎకరములవరకు అనేకమంది రైతులకు పారుచున్నది. యిట్టి సందర్భములో బలరామిరెడ్డిగారు స్వార్థముకొరకు ఉపయోగించినది ఏదిగాని లేదు.

మేనకూరు బలరామిరెడ్డిగారు జిల్లాబోర్డు మెంబరు కాకపూర్వముకూడా వారికి అనుభవము కలిగినటువంటి విషయమునుగురించి ప్రతిడిపార్టుమెంటువారికి సలహానిచ్చుచుండెడి విషయము అందరకు తెలిసియేయున్నది. ఇకనైనను వ్యక్తిదూషణమైన అసత్యవ్రాతలు వ్రాయకుండుట మానవధర్మము.

—దువ్వూరు రైతు

పానిపట్ లో పోలీసు కాల్పులు.

హోళీ పండుగరోజున పానిపట్ లో హిందువులు గావించుచుండిన ఊరేగింపును అడ్డపరచుటకు మహమ్మదీయులు దారికడ్డముగ ఒకరిచేతులను ఇంకొకరుపట్టుకొని రోడ్డుపైపరుండి వెళ్లిపో నిరాకరించిరి. పోలీసువారు తుపాకులను ప్రేల్చిరి. 7 గురు మరణించిరి.

నెల్లూరుమండల యువతీసమితి

పైసమితివారు యాజమాన్యమున 27-3-37 వ తేదీన నెల్లూరు వి. ఆర్. కాలేజిహాలునందు మహాసభ జరిగినది. శెక్కం ఇంద్రుమ్ట్రీలు సభ నలంకరించిరి. బ్రహ్మశ్రీ కాశీరాజు వెంకటసుబ్బయ్యశాస్త్రిలుగారు "పత్నీధర్మము"ను గురించి గంభీరోపన్యాసము గావించిరి. మంగళగీతములతో సభ ముగిసెను.

పాటూరు బాలసరస్వతమ్మ,
కార్యదర్శిని.

నెల్లూరుజిల్లా పంచాయితీ ఆఫీసరు.

నెల్లూరుజిల్లా పంచాయతీ ఆఫీసరుగారు పాటూరు గ్రామ పంచాయతీబోర్డు ప్రెసిడెంటు చిట్టమూరు వెంకారెడ్డిగారితో ఎన్నికలలో ప్రచారము చేయమని చెప్పలేదని వెంకారెడ్డిగారు వ్రాయుచున్నారు.

ముత్తుకూరు పంచాయితీ కోర్టులో

సివిల్ నెం 6/37 రు

శ్రీ గిరిరాజు శివకామేశ్వరరావు ముత్తుకూరు	వాది.
ఎదిరి.	
షేకు సాహెబ్ సాహెబ్ గ్రా పిడతాపోలూరు	ప్రతివాది.

యిందువల్ల ప్రతివాదికి తెలుపుట యేమనగా:—

యీ కోర్టులో నేను నీమీద తెచ్చియుండు రు 50/-లు దావాలో ప్రతివాదికి సమ్మను జారి కొరకు 5-4-37 వాయిదా వేసియున్నది. ఆరోజు పగలు 2 గంటలక్కు కోర్టుకు నీవు హాజరై నీ ఆక్షేపణ తెలుపుకొనవలెను. లేనియెడల దావా నీ పరోక్షమందు తీర్మానించబడును.

శ్రీ శివకామేశ్వరరావు,
వాది.



అనేకాంగ్లాయుర్వేద డాక్టరులామోదించిన
వైద్యం పెంచల నారసింహుని
(రిజిష్టర్డు) చర్మరంజన్ (రిజిష్టర్డు)

ఇయ్యది ఒక్కపూతలో తామర, తీట, గజ్జి, ఎంగిలిచిడుము, కురుపులు, పెలితిగుల్లలు, కాళ్లపగుళ్లు గుణమియ్యకున్న సొమ్ము వాపసు.

చర్మరంజన్ డిపో (రిజిష్టర్డు)
ట్రంకురోడ్, నెల్లూరు.

కృష్ణాజిల్లాలో జమీందార్ల జులుములు

వీరరాఘవపురం:—ఈవూళ్లో ఒకక్షత్రియు యింట్లో వంటలు చేసుకొనుచేళ్ళిన కొందరు కాడీలుశెళ్లి పోయినిమీదవున్న వంటపాత్రలను బ్రద్దలు కొట్టింది పోయిలో అకృత్యంతోవంటం కుండలను బ్రద్దలుకొట్టారు.

*　　*　　*

చెమిరెడ్డిపల్లె:—జమీందారు ప్రయివేటుసర్వే జరుగుతున్నది. ఇండ్లన్నీ రస్తాలలోకి ఎన్క్రోచి మెంటుంటున్నారు. ఈబాధ తప్పించుకోను ఎన్నో టున్నిబ్బంది, కర్ణసిబ్బంది కృషీవలులుక రైతులు బాధపడుచున్నారు.

*　　*　　*

వరుబండ:—ఈ గ్రామాన్ని శివవారిచేత జమీందారు బకాయిబాకీలన్నీ వదులుకొని అక్కా రావుచేత జమీందారుకు అమ్మినా, అక్కారావు చేత జమీందారుగారు అబాకీలనంతా నిర్బంధంగా కొన్ని అనునెల్లల్లో వసూలు చేశారట. అంతేకాకుండా మునుపటివలె రైతులు కట్టెగాని కంపగాని తెచ్చుకోకూడదని ఆర్డరివ్వు ప్యాసు యింరట.

*　　*　　*

నరాసిపురం:—జమీందారుగారి పనులుపూర్తి యగువరకు రైతులకు కూలీలు పనిచేయకూడదట. ఇచ్చేకూలి సంగతి చూస్తేనా చాలాతక్కువ. కొల్లలు, మాదిగ, మాలలు జమీందారుకు కావలసిన ఎరువు వెంటనుంచేయు ఉచితంగా సప్లయి చేయాలి.

కొంచెం భూవసతికల్గిన యిద్దరు రైతులు తమ భూములమధ్యనుండే కొంతభూమిని ఒక పావు కాయిద్దరు కొనుక్కోని దస్తావేజుకూడా వ్రాయించుకోనివ్వుంటే జమీందారుగారు సాహుకారును నిర్బంధించి భూమిని తాను తీసుకున్నాడట. ఇరువున రైతుల భూములకు మధ్య తనకు భూముంటే ఆరైతులను తనమాట జవదాటకుండా చేయొచ్చని జమీందారుగారి రాజకీయపు ఎత్తిది.

*　　*　　*

పుల్లేల గ్రామం:—జమీందారు సంత్వక మతం భూములు కలవు. రైతుల అరకలు 2 రోజులువచ్చి అమితచేయవలెను. కోరినప్పుడల్లా వెట్టికిబండ్లను కట్టవలెను. అస్పృశ్యులుగా వుండినా కూలీలు పనిచేయవలసినదే.

ఇతరులు యు 1 కి రు 100 లకు అడిగిన కవలం భూములను రైతులకు నిర్బంధంమీద రు 500 లకు జమీందారు అంటగట్టాడు. ఊళ్లో నిర్బంధాలు తప్పించుకోవాలికి రైతులు యీ భూములను కొనుక్కోక తప్పిందికాదు. కొత్తనిర్ణ వచ్చి హార నిర్ణ కొట్టకపోయినట్లు యీ భూములకోసం చేసిన అప్పుతీర్చడానికి వీటితోకూడా మునుపుండిన భూములనుకూడా అమ్ముకోవలసివచ్చిందట.

పడమటవంటి జమీందారుగారు 7 సం॥ భూగ్యము 8 వాయిదాలుగా వసూలుచేస్తున్న శిస్తును యిప్పుడు అంతామొత్తాన్ని ఫలితం చేతకుండని నవంబరు నెలలోనే కట్టాలంటున్నారు. సిమ్మెడీ తక్కువగా తెచ్చినా దస్తావర్తిగా చెల్లేవరకు ఆ వచ్చినపుకిని అక్కడినుంచి కదలడానికి వీలు లేదట.

*　　*　　*

పుల్లేల వడివి గ్రామం:—అప్పిరెడ్డి అనే రైతుకు చెందిన కొంతభూమిని జమీందారు తీసుకొని దానికి బదులు వేరేభూమి పట్టాకు యిస్తామన్నారు; కాని రైతుకు బదులు భూమి రాకపోవటం అటుండనిచ్చి జమీందారు స్వాధీనపరచుకొని అను

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు.

నాయుడుగారూ! జిల్లాబోర్డులు, మునిసిపాలిటి ప్రతినిధులు ఎలక్షనులో కొన్నింటికి ఎన్నుకోబడకపోయినా నామినేషన్ అనే దొడ్డిదోవమూలాన తమరు తిరుగా కొన్నిటి అధ్యక్షులైనారు. కాని ఈ నామినేషన్లవల్ల చాలాకాలం రాజకీయరంగంలో నిలబడలేమని తెలుసుకోనియికనైనా ప్రజాభిమానాన్ని చూరగొన ప్రయత్నిస్తారా?

*　　*　　*

మునిసిపల్ ఎన్నికలుగుసగుసలు అప్పుడే బయల్దేరాయి. టిక్కెట్లు, మేకలమూలాన ఓటర్ల లిస్టుల్లో విశ్వామిత్రసృష్టి జరిగిపోయింది వృషభరాశిగా వుండేవ వార్డుల్లో.

*　　*　　*

స్పెయినులో జరుగుచుండేంతటి యుద్ధంకన్నా యింకా ఎక్కువగానే ఘంటాఫీసు రాజకీయాల్లో జరుగుచున్నదంటే అతిశయోక్తి కానేరదు. డైరక్టర్ల పార్టీలు పెట్టుకోని ఒకరిని ఒకరు తల్లక్రిందులు చెయ్యాలనే ఆలోచనలు వదలేసి బాకీలు వసూలుచేసి ఎక్కువలాభం చూపడానికి తమశక్తినంతా వినియోగిస్తే ఘంటుకు, నిజంగా సేవచేసిన వారగుతారు. చంటాదారుల అభిమానం సంపాదించుకొన్నవారగుతారు. స్వలాభాపరులైన డైరక్టర్లు వుండడం మంచిదికాదు. చంటాదారులు కళ్లుమూసుకోని వున్నంతకాలం యింతకాక మరేమౌతుంది చెప్పండి?

*　　*　　*

ఎర్రపెట్టెకు ఓట్లువేయమనే పిచ్చిభ్రమతో కందకూరులో పాతట్రస్టీలను యిద్దర్ని రాజీనామా యిప్పించి కొత్తగా యిద్దర్ని నామినేటుచేశారు. ఓట్లుకాస్తా పిల్లేత్తుకపోయింది. అంతటితో పూరుకోకుండా మారంరెడ్డి చినరాఘవరెడ్డి అనేకొత్త ట్రస్టీ తిరునాళ్లలోకూడా తనప్రతాపం చూపబోయి వెల్లకిలపడ్డాడు సల్లురు నవ్వేటట్టు. తిరునాళ్లసమయంలో జరిగే రైతుసభను చూచి పట్టలేక దేవాలయంలో వంటఆపమని ఆర్డివెన్ను ప్యాసు చేయటంమూలాన ప్రేక్షకులకు గ్రామమంతా విందులు ఏర్పాటయినాయట.

భవించుచుండే భూమిశిస్తును, పట్టాపేరు తొలగని కారణంచేత ఆరైతువద్దనే వసూలు చేస్తున్నారట.

నొడ్లకు జబ్బుగావున్నందున గ్రామదేవతకు మడుపుకట్టవలెనని రైతులంతా దేవాలయముకడ్డకు వెళ్లగా ఆవిషయంగురించి ముందుగా తనతో విన్నవించుకోలేదని జమీందారుగారు రైతులనందరిని అవమానకరంగా మాట్లాడినారట.

*　　*　　*

పుల్లేల:— వేరుశనగవల్ల రైతులకు లాభం కల్గిందని యు 1 కి రు 1-2-0 శిస్తుకుబదులు రు 2 లు వంతున జమీందారు వసూలు చేశాడటగాని ఫిబ్రవరినెలలో కురిసిన వర్షమువలన పొగతోటల మైన సుమారు రు 10 వేలకు తక్కువకాకుండా నష్టమేయుండగా దానికేమటుకు శిస్తుమజరా యివ్వరట.

*　　*　　*

కాంగ్రెసు ఎలక్షన్ మీటింగు జరుగుతుందని జరిగే చాటింపును పెంగోలను గ్రామ సగం వాటాదారగు పుల్లేలవారు బెదరించి ఆపేయించేసినారట. సభకువెళ్లవద్దని వీరన్నిచెప్పినా రైతులు మాత్రం వీరిమాట వినకుండా సభకువెళ్లారట.

ఒక ట్రస్టీ జబ్బుగావుండినందున రాలేదు. రెండో క్రొత్తట్రస్టీ దగ్గరవుండి రథోత్సవాన్ని జరిపాలనివారు అంగీకరించలేదు. పాతట్రస్టీ మూడోఆయన రథోత్సవం జరిపారు. రథం వడివృన్లోకి వచ్చినతరువాతరథంమోకులు అందరు క్రిందపడేశారు రథం ఆగిపోయింది ప్రజలంతా సభచేసి క్రొత్తట్రస్టీలపైనిరసనతీర్మానాలు గావించారు. ఓట్లకోసరం ఇటువంటివారిని ట్రస్టీలుగా కొండప్పగారు నియమించడం అక్రమమన్నారు. క్రొత్తట్రస్టీ రాఘవరెడ్డిగారు ఈమాపణ యిచ్చేవరకు రథం కదలనివ్వ రప్రజలు. శేషురెడ్డిగారు సమాధానపరచి రథోత్సవం పూర్తిచేయించారు.

కొండప్పగారు ఇకమీదనైనా ఇటువంటి ట్రస్టీలను నియమించకుండా వుంటే ఇప్పుడుండే 16 మంది సభ్యులుగల జస్టిసుపార్టీకన్నా కేమున్ల శాపాలు తగులకుండా వుంటాయి.

*　　*　　*

వెంకటగిరి దివాంజీగారూ! పొదిలె తాలూకా గ్రామాల్లో రైతులకు శిస్తుకు సరిగ్గా రశీదులివ్వకుండా అల్లాడిస్తున్నారటనే కొంచెం విచారిస్తారా?

*　　*　　*

వెంకటగిరి తాలూకాలో ఎలక్షనానంతరం నిర్బంధాలు అధికమౌతున్నాయి. జిల్లా అధికారులు యీ విషయం గమనించాలి.

*　　*　　*

పొదుగూరివారికి నెల్లూరులో ఎడ్యుకేషన్ కౌన్సిలు గ్రాంటుచెక్కులు బట్వాడా చేయకుండా వుత్తర్వులు జరగాలని టీచర్లు వెయ్యికళ్లకు ఎదురుచూస్తున్నారట. ఈ సమస్య యీనాటిదిగాదు. ప్రెసిడెంటుగారు తప్పకుండా కృతపద్ధతి అనుసరిస్తారనుకుంటాం. లేకపోతే టీచర్ల మొర చెప్పవలసి కావచ్చుంది.

*　　*　　*

పొదిలె తాలూకాలో జమీన్ రైతుమహాసభ యేర్పాట్లు జరుగుచున్నాయని వినేటప్పటికల్లా ఉత్తరఖండ దివాను నేమ్మారుగారు కలవరపడ్డాడట యీవిచ్చు యిక్కడికి కూడా వచ్చిందని.

*　　*　　*

ప్రెసిడెంటు రెడ్డిగారికి వర్క్స్ కమిటీ ఉద్యోగంకూడా హుళక్కిఅయిపోయింది. పింఛను మాట ఇంతవరకూ పైవెయ్యగానేవుంది.

*　　*　　*

దేవాలయబోర్డు ప్రెసిడెంటుగారూ! మాలకొండ దేవాలయాన్ని బోర్డువారు స్వాధీనపరచుకున్నా నౌకరులు మునుపటివలెనే రుసుములు చెల్లిస్తేనేగాని పెండ్లిండ్లు వగైరాలు చేయించరని ప్రజలను యిబ్బంది పెట్టుచున్నారట. రశీదులు ఇవ్వకుండా వసూళ్లుకూడా జరుగుతున్నాయట. యీ దేవాలయంలో వివాహాలకోసరం చాలాదూరం నుండి కూడా వస్తారు. తమ దృష్టి దీనిపైన కొంచెం మరలిస్తారా?

*　　*　　*

ఆడేం ఖర్మమోగాని జిల్లా ఇంజనీరు వారిప్పుడిటు మైపాడు రోడ్డువైపు అటు దుత్తలూరు ప్రాంతం రైతులయందు అసంతృప్తి అధికమైపోయింది.

క్రిష్ణాపట్నం ప్రాంతపు రైతులు కలెక్టరు మెట్టూరుకెళ్ళి పైరు మలమల మాడిపోతున్నది, నీరిప్పించమని చెప్పుకుంటే రైతులనుకూడా తీసుకొనిపోవ నవసరంలేదని కలెక్టరుగారితోకూడా తాను వెళ్లి ఎండిపోయ్యేపైర్లను చూపకుండా బాగుండే మరోవూరి పైర్లను చూపేరట. షెబాస్! ఎంత దయార్ద్ర హృదయమయ్యా మీది ఇంజనీరుగారూ!

నీళ్లవసతి యుండియూ పైరులు ఎండిపోవటం ఇంజనీరుగారి ఉదాసీనతప్ప మరేదికాదంటారు రైతులు. ఇటువంటి విషయాల్లో ఇంజనీరు వారివల్ల రైతులకు నష్టపరిహారం యిప్పించడం అత్యవసరం. జిల్లాకలెక్టరుగారు యీ విషయంలో తగుమైన విచారణజరిపి ఇకముందైనా ఇంజనీరింగు డిపార్టుమెంటువారు న్యాయంగా ప్రవర్తించునటుల తగు కట్టుదిట్టాలు చేయడం అత్యవసరం.

ఇంగ్లాండులో యువతులు సిగ్గువిడియుదువదలి స్వేచ్ఛగా విహరించుట సంఘ వినాశమునకు కారణమగుచున్నదని ఇండస్ట్రియల్ కమీషను తెలుపుచున్నది. కావున పాశ్చాత్య స్త్రీల పద్ధతులను అవలంబించుట ఎంతహానికరమో భారతీయులు గుర్తింపవలెను.

Premier Insurance Building Society Ltd.,
Head Office, Madras.

Chief Agency Office, Hospital Road, Santhapet, Nellore.

10 రూపాయిలజీతం డిబించరుకు రూ. 200 బోనస్సు యివ్వడమయినది

10 రూపాయిల విచాపాడిబించర్లు ఒకటెంటికి రు, 100—0—0 బోనస్సు ఇక జనవరి మాసములో యివ్వడమయినది. యీకంపెనీలో భీమాచేసి పాలసీ తీసుకొన్నవారికి, యితర కంపెనీలకువలె మరణానంతరముగాని ఎండోమెంటు తరువాతగాని, యిచ్చుటకాక, ముందే పాలసీదారులు గృహములుకొనుటకు, కట్టుకొనుటకు గృహములమీద ఋణములు తీర్చుటకు గాను, నూతనముగ ఋణములుకావలెనన్నగాని, భీమాచేసిన మొత్తము ముందుగానే యివ్వబడును. ఋణము తీసికొన్నపిదప, భీమాచేసినవారు మరణించినవారివారసులు ఋణము తీర్చవలసిన బాధ్యతలేక, కంపెనీవారు ఋణపత్రము రద్దుచేసి పాలసీదార్ల వారసులకు సొత్తునప్పగింతురు.

ఇప్పటివరకు మైకంపెనీవారు వారిపాలసీదారులకు రూ 2,75000 - పర్యంతము ఋణము నిచ్చియున్నారు.

ఈక్రింద చిరునామాకువ్రాసి వివరములుపొందవచ్చును.

Apply to:—

The Chief Agent,

Premier Insurance & Building Society Ltd.
No. 910 Edhawari St., Nellore.

Wanted:—

Agents on Monthly Salary of Rs. 75 besides handsome Commission.

తాత్కాలిక మద్రాసు మంత్రివర్గము

కాంగ్రెసువాయకుడు సి. రాజగోపాలాచారి గారు లిబరల్ ప్రముఖుడు వి. యస్. శ్రీనివాస శాస్త్రిగారు, మంత్రివర్గనియామకము నిరాకరించిన మిగతా సర్. కె. వి. రెడ్డి నాయుడుగారు మంత్రివర్గ నియామకము అంగీకరించిరి.

మంత్రివర్గము క్రిందివిధముగ నుండును.

(1) సర్. కె. వి. రెడ్డినాయుడుగారు:— పబ్లిక్ ఆ, లా, కెమిక్యూడిపార్టుమెంటు.

(2) ఎ. టి. పన్నీరుసెల్వంగారు:— ఆర్థిక, హోమ్ డిపార్టుమెంటు.

(3) యం. ఎ. ముత్తయ్యచెట్టియారు:— స్థానిక పరిపాలన.

(4) పి. కొరిపుల్లాపాహెబుగారు:— పబ్లిసిటీ డిపార్టుమెంటు.

(5) యం. సి. రాజాగారు:— డెవలెప్ మెంటు డిపార్టుమెంటు.

(6) ఆర్. యం. పాలెట్ గారు:— విద్యా శాఖ, ఆరోగ్యశాఖ.

సర్. కె. వి. రెడ్డినాయుడుగారు ప్రధాన మంత్రి జీతము నెల 1-కి రు 3000 లు. ఇంటిబాడుగకుగా అలెవెన్సు రు 400 లు.

మిగత మంత్రులజీతం రు 2500. లు ఇంటిబాడుగ అలెవెన్సు రు 400.

అల్లాడి కృష్ణస్వామయ్యరుగారు అడ్వొకేటు జనరలుగ మరల నియమింపబడిరి.

మచ్చిసు సర్వీసు కమిషన్ ఛైర్మన్ సభ్యులు మరల 3 సం॥ నియమింపబడిరి.

జస్టీసుపార్టీ సభ్యులు పార్టీపక్షమువగాక వ్యక్తిగతముగ మంత్రిపదవులు అంగీకరించిరట.

శాసనసభ అగష్టు 1 వతేదివరకు సమావేశ పరచబడదట.

మద్రాసు అప్పరు చేంబరుకు నామినేషన్లు

1. సర్. కే. వి. రెడ్డిగారు
2. సర్. మహమద్ ఉస్మాన్ గారు
3. రైట్ ఆనరబిల్ వి. యస్. శ్రీనివాస శాస్త్రిగారు
4. కట్టమంచి రామలింగారెడ్డిగారు
5. డాక్టరు పి. జె. థామస్
6. దివాన్ బహదూర్ ఆర్. శ్రీనివాసన్
7. మిస్టర్ హోస్సమెన్
8. రావుబహదూర్ యం. రామన్.


సర్. మహమ్మద్ ఉస్మాన్, డాక్టరు పి. జె. థామస్ గారల సభ్యత్వము 9 సం॥లు; సర్. కె. వి. రెడ్డి శ్రీనివాసశాస్త్రి, పి. ఆర్. రెడ్డిగారల సభ్యత్వము 6 సం॥లు; ఆర్. శ్రీనివాసన్, యం. రామన్ గారల సభ్యత్వము మూడు సంవత్సరములుగ నిర్ణయింపబడెను. ఇంకను రెండుగలవు.

ఏ ఆంధ్రులు ఆక్టింగు గవర్నరులయినందున ఆంధ్రదేశమంతా అపూర్వోత్సాహం చూపిందో వేదు వారు కాంగ్రెసు నిరాకరించిన మంత్రి పద్ద నియామకానికి అంగీకరించినందుకు తెలవంచు కోవచ్చింది.

* * *

రెడ్డిగారికి సర్వీసు కమిషన్‌లో ఉద్యోగం మాటతూడ హుళక్కి అయిపోయింది కాబట్టి డీసిలోనూడా పిండిమాటే గెల్చింది.

ఏ పార్టీకి సంబంధించని మంత్రివర్గం



జస్టీసువారూ యీమంత్రులు మావారు కాదంటారు—

పీపిల్సుపార్టీవారూ యీమంత్రులు మావారు కాదంటున్నారు—

ముస్లింపార్టీవారూ మావారు కాదంటున్నారు—

ఓటర్లంతా వీరు మావారు కాము బాబో అంటున్నారు—

కాంగ్రెసువారు అసలే వెలిబెడుతున్నారు—

ఇకనే పార్టీకి సంబంధించిన వారండీ ఈ మంత్రులు?

నెల్లూరు హర్తాలు

నెల్లూరులో హర్తాలునిన్న జయప్రదంగాజరిగింది. బజారు, ట్రంకురోడ్డు స్టోనుహౌసుపేట, పవాసేటలలోని అంగళ్లు కాఫీహోటళ్లు కిల్లీఅంగళ్లు అచ్చుఆఫీసులు అన్ని మూసివేశారు. అందరు కొత్తయిండియాచట్టాన్ని నిరసిస్తున్నారని ఇందువల్ల విదితమైంది. పాయింత్రం తిప్పరాజువారి సత్రంవద్ద బ్రహ్మాండమైన సభ జరిగింది వేయిమందికైగా వచ్చారు. నూతనచట్ట నిరసనతీర్మానం ఏకగ్రీవంగా అపూర్వోత్సాహంతో ఆమోదించారు.

పెండ్లి కట్నాలు.

అల్లూరువాస్తవ్యులు శ్రీయుత నూకలపాటి వెంకటపతిరెడ్డిగారు తన కోమార్తె వివాహ సందర్భమున రు 5 లున్నగ్గణేశం సుబ్బారెడ్డిగారు కొమారుని వివాహసందర్భమునను 5 బోగోలు బచ్చు వెంకటకృష్ణయ్యగారి వల్ల తన పినతండ్రిగారి కుమార్తె వివాహ సందర్భమున రు 5 లున్నా జమీర్యోతు పత్రికకు కట్నములు చదివించినందులకు ఎంతయూ కృతజ్ఞులము.

—బి. వి. నారాయణరెడ్డి,
జిల్లా జమీర్యోతు సహాధ్యక్షుడు.

28—3—37 తేదిన నెల్లూరు టౌన్ కాంగ్రెస్ కమిటీకి శ్రీయుత వెన్నెలకంటి రాఘువయ్యగారు, రాధ్యక్షులుగను, ముత్తరాజు గోపాలరావుగారు కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి. కమిటి సభ్యుల ఎన్నికకూడా జరిగెను.

వెంకటగిరి తహశీల్దారు రైతుల చీలదీయుట.

ఎలక్షన్ ఫలితంగా మోపూరు గ్రామంలో తహశీలుదారుగారి అభిమంత్ర ఆశీర్వాదాలతో విధేయులపార్టీ ఒకటి 24-2-36 తేది సుధదినాన్న సంప్రాప్తమణరిగింది. ఈపార్టీముఖ్యులు 6గురు ఒకరెడ్డిని పెద్దజేసి వసూలుచిహ్నాపెట్టి వారికి అప్పగించారు. ఇంతో కాయవసు ఫారెస్టుగార్డు ఉద్యోగం. మొన్న 31 తేది గ్రామజాతర చేయాల్సివచ్చింది. గ్రామస్తులు మామూలుప్రకారం చాటించారు. క్రొత్తగాపుట్టిన విధేయులుపార్టీ తహశీలుదారుగారి మద్దతు చూచుకొని మామూలు అచానికి ఎదురుతిరిగారు. పక్షపాతులు వినమించేట్టు తేలింది. వెంకటగిరి సబ్ మేజస్ట్రేటువారికి యీ సంగతితెలిపి 27 తేది మోపూరువెళ్లి ఇరుపార్టీలకు సమాధానంపెట్ట ప్రయత్నించారు. వీరి సలహాను క్రొత్తపార్టీ ఒప్పుకోలె. కొండోపార్టీవారు మేము విరమించుకుంటాం క్రొత్తపార్టీవారినే చేసుకోమన్నారు. సబ్ మేజస్ట్రేటువారు రు 10 వేలు వూచీని శాంతికిభంగం కలుగకుండా వుండడానికి యిచ్చి క్రొత్తపార్టీవారినే జాతర చేసుకోమన్నారు. వూచీమాటయితే మాకుకూడా వద్దొన్నారు. క్రొత్తపార్టీవారు కొండోపార్టీలవద్ద జాతరచేసుకోమని వ్రాయించుకొని మెజస్ట్రేటుగారు వెళ్లారు.

తహశీలుదారుగారిపై కొండంత కథచెట్టుకొని రంగంలోకి దూకిన క్రొత్తపార్టీవారు విఫలమనోరథులై చేసిన తప్పకు తిమ్మిరాజు సీతనుకొన్నారట లోలోపల, తహశీలుదారుపార్టీలో పదిమంది కూడా చేరలా. మిగతగ్రామమంతా ఏకమైంది.

నెల్లూరు స్టోనుహౌసుపేట డివిజను కాంగ్రేసు సంఘం.

4—4—37 తేదీ ఆదివారం పాయింత్రం 6 ఘంటలకు స్టోనుహౌసుపేట పవాబుపేట, శ్రీరంగరాజపురం కైలుకైనకు తూర్పు నివసించే జనులకు ప్రత్యేక కాంగ్రెసుసంఘం క్రొత్తనిబంధనల ననుసరించి ఏర్పాటుచేయబడును. వైసభ శ్రీరంగరాజపురంలో ఆయలూరు వెంకయ్యగారి సత్రానికి వెనక ఉండే యూనిపాల్ పార్కులో జరుగును.

వెన్నెలకంటి రాఘువయ్య,
నెల్లూరుటౌను కాంగ్రెసు ప్రెసిడెంటు

నెల్లూరుజిల్లా మోటారు డ్రైవర్ల సంఘం.

ఈ సంఘం 11—4—37 తేది ఆదివారం ట్రంకురోడ్డులో శ్రీ బంధుగుల నరసింహాచార్యులు వి.ఏ. ఎల్. గారి యింటివద్ద పాయింత్రం 7 ఘంటలకు జరిగే సమావేశములో స్థాపించబడును. యావత్తు మంది డ్రైవర్లు, కండక్టర్లు, క్లీనర్లు ఈసభకు రాగోరుచున్నాను.

వెన్నెలకంటి రాఘువయ్య.

ఇకనైనా రైతులు ఎన్నికలుకొకరుల, స్వార్థపరుల మనిబూసిన మారేడుకాయవంటి మాటల నమ్మి చీలికలు కలుగజేసుకొని అనవసరపార్టీలు పెంచుకోకుందురుగాక.

—ప్ర

భారతీయ చర్మ పరిశ్రమ.

భారతదేశములో చర్మముల పరిశ్రమ మిగుల ప్రముఖమైనది. భారతదేశ ఆర్థికాభివృద్ధి కిది యెంతయు తోడ్పడుచున్నది. ఏటా 40-50 కోట్ల రూపాయల వ్యాపారము సాగుచున్నది. భారతదేశములోని నిమ్న జాతులయందలి నిరుద్యోగమును బాపుటకు నిది యెంతయు తోడ్పడుచున్నది. అన్ని విధములుగ వెనుకబడియున్న నిమ్న జాతుల యభివృద్ధి విషయమై ప్రభుత్వమువారు గూడ శ్రద్ధ వహించుట అత్యవసరము.

ఈతోళ్ల పరిశ్రమ విషయమై ప్రపంచములోకెల్ల భారతదేశము ప్రముఖస్థానము నాక్రమించుచున్నది. భారతదేశపు పశుసంపద యీ క్రింది విధముగ నున్నది.

	ప్రపంచము	భారతదేశము
ఆవులు	6000 లక్షలు	1600 లక్షలు.
ఎనుములు	470 „	340 „
మేకలు	2030 „	530 „
గొఱ్ఱెలు	6750 „	410 „

ప్రతి సంవత్సరమును తయారగు చర్మముల సంఖ్య యీక్రింది నున్నది.

	చర్మముల సంఖ్య
ఆవులు, ఎద్దులు	20,000,000
ఎనుములు పోతులు	3,5000,000
మేకలు	22,000,000
గొఱ్ఱెలు	11,500,000

మరియు పాములు, మొసళ్లు మొదలగు జలచర జంతువుల చర్మములుకూడ మనదేశములో విరివిగా దొరకును. భారతదేశమునగల అన్నితరగతుల ప్రజల అవసరమగు వస్తువులన్నియు యీ చర్మములతో తయారుచేయవచ్చును. చర్మములను తయారుచేయు వస్తువులుకూడ మనదేశములో దండిగాను చౌకగాను దొరుకును.

ఇన్ని వసతులుండియు భారతదేశములో నీ పరిశ్రమ చాల హీనస్థితిలోనున్నది. దీనికి సాంఘిక యార్థిక సాంకేతిక కారణములు ప్రాధాన్యములు.

ఆర్థికముగ భారతీయులు చాల బీదస్థితిలో నున్నారు. భారతదేశీయుల యార్థికస్థితి బాగుపడినగాని తోళ్ళపరిశ్రమయు మరిరే యితరపరిశ్రమయు అభివృద్ధిచెందజాలదు. భారతదేశములో తయారైయిన వస్తువులు యిచ్చటనే ఖర్చగువసతులు కల్పించవలెను. ఇచ్చటి వస్తువులు విదేశపు బజారులలో పోటీ కాగలేవు. మరియు ముడిచర్మము అత్యధికముగ విదేశముల కెగుమతి యగుచున్నవి. ఒక్కొక్కప్పుడు గ్రామములలో రైతుల యవసరములకే చర్మములు దొరకుట దుర్లభమగును

కావున ప్రభుత్వమువారు పశుసంపద దభివృద్ధికి తోళ్ళ పరిశ్రమాభివృద్ధికిని తగు ప్రోత్సాహ మొసగినయెడల భారతదేశములోని నిమ్నజాతుల యొక్క రైతులయొక్కయు యార్థికస్థితి బాగుపడి దేశసౌభాగ్యమునకు తోడ్పడినవారగుదురు.

భావనగరు సంస్థానమున ఖద్దరుకై ప్రచారము చేయుచుండిన ముగ్గురిని సంస్థానోద్యోగులు అరెస్టుచేసిరి.

* * *

లండను ప్రాంతమంతటిలో ఆకేరులు రేటి... లలో తిరుగుచున్నారు. కావున యెప్పుడైన ... కాలితో ... ముందు జాగ్రత్తగా ... నున్నది.

వ్యవసాయకూలీల సంఘాలు, సభలు.

నెల్లూరులో

17—3—37

నెల్లూరు పడమర కోటమిట్ట యానాది స్కావింజర్ల సభ.

18—3—37

వేమాలకొట్టి మాలవాడ హరిజనపాకీవారి సభ, మున్సిపల్ పాకీవారిసంఘం స్థాపింపబడెను. 150 మంది స్కావింజర్లు సంఘంలో చేరిరి. రావిలాలరి శేషయ్య కార్యదర్శి. కమిటీని ఎన్నుకొనిరి. రూపాయకు 0.2-0 వసూలుచేయు వడ్డీ వ్యాపారులవద్ద (అనగా సం॥ 100 కి 150 రూపాయలు వడ్డీ అన్నమాట) బాకీలు తీసుకోకూడదని తీర్మానించిరి.

19—3—37

పంతపేట జోగరవాండ్లతోను మట్టుపనిచేసే కూలీలతోను సంప్రతించుట. జోగరవాండ్లసభను ఏర్పరచుట.

20—3—37

కోవూరుతాలూకా ఉలవపాళ్ల యానాదిసంఘం సభ.

21—3—37

కబాడీపాళెంలో లేబరు యూనియన్ స్థాపించబడెను. కమిటీ ఏర్పడెను. దారా ఆదెయ్య అధ్యక్షుడు. పోలారు సుబ్బయ్య కార్యదర్శి. అస్పృశ్యతకు దైలుశిక్ష విధించవలసినట్లు పిచ్చమ్మంటలు రద్దుపరచి అనాధీనపు భూములు కూలీలకు ఉచితముగా రిజిష్టు చేయవలసినట్లు తీర్మానింపబడెను.

24—3—37

సోమరాజుపల్లె కొరుటూరు హరిజన పాళెములలో సభలు.

పై అన్ని సభలలో వెన్నెలకంటి రాఘవయ్యగారు వ్యవసాయకూలీల సంఘాలను స్థాపించి ప్రతినిధుల ఎన్నికలు జరిపిరి. రావిలాలరి శేషయ్య కొప్పోలు సుబ్బరామిరెడ్డిగార్లు కూలీల కష్టాలను గూర్చి మాట్లాడిరి.

—ఒక విలేఖరి.

జాతీయత బలపడుటకు ఒకభాష అవసరము.

గాంధి మహాత్ముని ఉద్బోధము.

మద్రాసునందు 27 తేది హిందీపట్ట ప్రదానోత్సవము గావించుచు గాంధి మహాత్ముడు హిందీపరీక్షాకృతార్థులను గురించి యిట్లుపదేశించిరి.



"హిందీభాషను జాతీయభాషగ నభ్యసించుట తప్పనియు అభాషయం దెక్కువ పాండిత్యమును సంపాదించుట కల్పించుట మరింత తప్పిదమనియు, అభిప్రాయపడువారు కొందరున్నారు. కాని అట్టి ప్రతికూలాభిప్రాయములు కానివారందరును ఇతోధికమగు ఉత్సాహముతో హిందీ భాషాభ్యాసమును కొనసాగింపవలెను. హిందీ భాషా పఠనమువలన మాతృభాషకు భంగము కలుగునను భయమున కట్టి అవకాశమునులేదు, ప్రాంతీయభాషకును, రాష్ట్రభాషకును ఏవిధమగు వైరుధ్యమును లేదు. ప్రాంతభాషలు పరిపూర్ణముగ నభివృద్ధినొంది పుష్టివంతములై వికసించినపుడే రాష్ట్రభాషకుగూడ మరింత పుష్టివికాసము కలుగును. ప్రాంతీయభాషలు దుర్బలములైన, రాష్ట్రభాషయు దుర్బలమునగును. కనుక హిందీని జాతీయభాషగ నభ్యసించుటవలన ప్రాంత మాతృభాషలకు భంగముకలుగునని భావించుట కేవలము నిరాధారము. కనుక ప్రతిభారతీయుడును హిందీభాష నభ్యసించి భారత జాతీయతను బలపరుపవలెను. భారతీయులందరి కొకభాష లేనిచో వారిలో జాతీయత బలపడజాలదు.

అభిలాషయున్నచో సులభముగ హిందీభాష నేర్చుకొనవచ్చును. రోజుకొక్క అరగంటకాలము యీకార్యమున కుపయోగించిన చాలును. కొలదిదినములలోనే చక్కని జ్ఞానమును సంపాదింపవచ్చును.

కలకత్తాలో 17 అరెస్టులు.

ప్రభుత్వచర్య బహిరంగ సభలో నిరసింపబడుట.

క్రొత్త రాజ్యాంగమునపట్ల తమ అసమ్మతిని ప్రకటించుటకై ఏప్రెల్ 1 వ తేదీన ఒక బ్రహ్మాండమైన ఊరేగింపును జరుపుటకు ఉత్తర్వు నొసంగవలెనని కరాచీ కాంగ్రెసు కమిటీవారు పోలీసువారి అనుమతికోరగా పోలీసువారు అనుమతినివ్వ నిరాకరించిరి.

మార్చినెల 29 తేది మొదలు ఏప్రెల్ 4 వ తేది వరకు కలకత్తా నగరమునందుగాని, చుట్టుపట్లనున్న పేటలయందుగాని ఊరేగింపులు సభలు ప్రదర్శనములు ఏవియు జరుపరాదని కలకత్తా పోలీసు కమీషనరు నిషేధించెను.

పోలీసు కమీషనరు ఉత్తర్వును ఉల్లంఘించుచు నూతన రాజ్యాంగమునపట్ల నిరసనము తెలుపుటకొరకు ఊరేగింపు 27 తేదీన బయలుదేరెను. వెంటనే బెంగాల్ కాంగ్రెస్ కమిటీకి పూర్వము సెక్రెటరీగ వుండిన హేమంతకుమార్ బోసుగారును, మరి 16 మంది కాంగ్రెసువారును అరెస్టుచేయబడి జామీనుమీద విడుదల చేయబడిరి.

బహిరంగ సభ.

పోలీసు కమీషనరు ఉత్తరువుపట్ల నిరసనము తెలుపుటకు బహిరంగసభ జరిగెను.

ఏప్రెల్ 1 వ తేదీన రాజ్యాంగము నిరసించుటకు మీటింగులుగాని హర్తాలుగాని జరుపకూడదని పోలీసు కమీషనరు గావించిన ప్రకటనను ఖండించుచు తీర్మానము గావించిరి.

అరెస్టులు అక్రమమని మరొక తీర్మానము గావించబడెను.

జవహరిలాలుగారి ప్రకటన.

కలకత్తా నిషేధపుటుత్తర్వు అరెస్టులు గురించి జవహరిలాలుగారు క్రిందిప్రకటనగావించిరి:—

కలకత్తాలో ఉత్సవములు, హర్తాలు జరుపరాదని నిషేధించుచు పోలీసు కమీషనరు ఉత్తరువు చేసినట్లునేను యిపుడేచూచితిని. సోషలిస్టు పార్టీ కార్యదర్శి ఉద్రేకపూరితమగు విన్నపము గావించెనను కారణమున యిట్లుచేసెనని కమీషనరు తెలిపెను. ఏప్రిలు 1 వ తేది హర్తాలు కాంగ్రెసు మహాసభవారు యేర్పరచి నదియు నూతన రాజ్యాంగ విధానము పట్ల నిరసనము తెలుపుటకు సక్రమమగు శాంతవిధాన మనియే యనియు కమీషనరు ఎరుగవలసియున్నది. వారి ప్రతిబంధకమునుబట్టి యీనూతనరాజ్యాంగ విధానము వలన మనము ఇపు డనుభవించు చున్న పోలీసురాజ్యము తొలగదని రుజువగు చున్నది. ముఖ్యముగా బెంగాలులో ప్రాతపద్ధతియే కొనసాగును. యీప్రాతపద్ధతినే మనము తొలగించుటకు ప్రయత్నించు చున్నాము. నూతనపట్టమునకు ప్రజలప్రతికూలభావము శాంతముగ సక్రమముగ వెలిబుచ్చుటకు పోలీసు ప్రతిబంధకము కల్గించుట బట్టి ప్రతికూలభావము మరింత ప్రకటితమగును.

దక్షిణరామ్నాడు జిల్లాబోర్డువారు తమ క్రిందవుండు పాఠశాలలు, ఆఫీసులను హర్తాలు రోజు ఏప్రెలు 1 వ తేదీన మూయవలెనని తీర్మానించిరి.

ఉత్తరరామ్నాడు జిల్లాబోర్డువారు ఏప్రెలు 1 వ తేదీ హర్తాలురోజున జిల్లాబోర్డుఆఫీసు మూయవలయునని ఏకగ్రీవముగ తీర్మానించిరి.

జీవామృత గుణగాథ

అన్ని ఋతువులలోనను మానవుడు ఆరోగ్యముగా వుండాలి. కాని అది అందరికీ సాధ్యంకాదు. కొందరికి కొన్ని ఋతువులలో ఆరోగ్యము పూర్తిగా ధ్వంసమై పోతుంది. ఏడాది పన్నెండు మాసముల పొడవునను ఆరోగ్యము, బలము, తేజస్సు ఉత్సాహము నీయగలది — ముఖ్యముగా గాడ్పులనుండి, ఎండాకాలపు నిస్సత్తువ నీరసములనుండి మానవులను రక్షింపగలది జీవామృతము. అటువంటి సమయమున నూతన ప్రపంచము జీవామృత గుణగాథాగానము చేయుటలో వింతయేముంది!

జీవామృతము

ఆధునిక బల ఆరోగ్య ప్రదాయిని

ఆయుర్వేదాశ్రమము, మద్రాస్.

Agent:— C. Subba Row & Sons, Nellore.

భారత దేశము సామ్యవాదము.

మహాత్మాజీ అభిప్రాయములు.

పి. సుబ్రహ్మణ్యాచార్యులు.
[విశాఖ పేంటి, కాకినాడ కోటగం, సెల్యూను]

[మహాత్మా గాంధిగారిని మిత్రదేశవిరోధిని సామ్యవాద విషయమై జరిగిన సంభాషణమును "హరిజన" పత్రికలో శ్రీ మహాదేవదేశాయిగారు ఈవిధముగా ప్రకటించిరి.]

మిత్రదేశవిరోధి:—భారతదేశమునకు సామ్యవాదము లాభదాయకమా?

మహాత్మాగాంధి:—రష్యాలోని సామ్యవాదమునంటి సామ్యవాదమును భారతదేశము కోరుటలేదు. అహింసాత్మకమైన సామ్యవాదమందు నాకు నమ్మకము కలదు.

మి. ని:—రష్యాలోని సామ్యవాదము వ్యక్తిగతమైన సంపత్తిని కలిగియుండుటను ఒప్పుకోదు. తమరు వ్యక్తిగత సంపత్తి ఉండవలదనుచున్నారా? వారలపక్షమున నున్నారా?

మహాత్మా—అహింసాత్మక సామ్యవాదము ప్రతికాలమునను ఆహ్వానింపబడును. ఆ సమయమున ధనమనుది లేక స్వంతమనునదిగ నుండదు. ఒకవ్యక్తిదగ్గర ధనమున్నను అది అంతయు ప్రజల కొరకుగా ఉండును. లక్షాధిపతులు తమ ఖజానాలకు యజమానులుగ నుండవచ్చును. కాని రాష్ట్రియ ప్రభుత్వము అవసరము వచ్చినప్పుడు తనయిష్టమువచ్చినట్లు ప్రజాహితకార్యములకొరకు వారిధనమును ఖర్చుపెట్టుకలిగియుండును.

మి. ని:—సామ్యవాదము విషయమై తమకును పండితజవహర్‌లాల్ గారికిని అభిప్రాయభేదమేమైన ఉన్నదా?

మహాత్మా:—భేదమున్నది. కాని అతిస్వల్పము. పండిత జవహర్‌లాలుగారు దాని ఫలితమును గురించి కొక్కిచెప్పుచున్నారు. నేను దాని పద్ధతినిగురించి చెప్పుచున్నాను. నాకు అహింస యందు నమ్మకము. జవహర్‌లాల్‌గారు అహింసకు విరోధిగాకపోయిననుగూడ అహింసాత్మక అస్త్రము చే మన ఉద్యమమున మనము కృతకృత్యులము కాగలనియెడల ఉద్యమసాఫల్యము కొరకు మనముచేరుబిభత్సమైన అస్త్రమును ధరించి తీరవలయునను అభిప్రాయముగూడ కలవారు. వారిభావము సిద్ధాంతరూపముగా దేర్పడియున్నది ఒకవేళ దౌర్జన్యమార్గమున స్వాతంత్ర్యము లభించినను నేను దానిని బహిష్కరించెదను. అది నిజమైన స్వాతంత్ర్యము కాజాలదు.

మి. ని:—తమ అహింసాత్మక అందోళనము వలన అంగ్లేయులు చప్పుడులేకుండా ఊరకనే భారతదేశమును వదలి వెళ్లిపోయెదరని తమరు తలచుచున్నారా?

మహాత్మా:—నాకునమ్మక మష్టేయున్నది.

ఫెడరల్ కోరు జడ్జీలు.

ఆల్ ఇండియా ఫెడరల్ కోర్టు జడ్జీలుగా పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సర్ మహమ్మద్ సులేమాన్ గారును, బొంబాయి హైకోర్టులో న్యాయవాదిగనున్న యం. ఆర్. జయకరుగారును 1937 అక్టోబరు 1వ తేదినుండి ఇండియా ఫెడరల్ కోర్టు యొక్క న్యాయమూర్తులుగా నియమించబడిరి.

వెంకటగిరి గ్రుడ్డిపరిపాలన

భూమి అమ్మవలసివచ్చి, శిస్తువసూలు మరొకరిపైన

మాలదాసుపేటకాలూకా పేకకిర్రిగ్రామమందలి కొన్నమవాండ్లు కర్రడిగ కాపురస్తుడు దుక్కా సుబ్బారాయుణరెడ్డి అను రైతు యొగర దొమ్మున ఉత్తరగరిపాయి యు 0-47 భూమిని మూగంరెడ్డి సుబ్బారెడ్డిగారికి విక్రయించి జిగ్రామంనుండి చలిపెట్టి నూమూసుకాలూకాలో చలపత్తాయి గ్రామంలో కాపురం చేకాను. పవరుభూమి రైతుసుబ్బారెడ్డిగారి యిలాకావారి అమీనిలంలో వున్నది. పవరుభూమి శిస్తుబాకీపై వేలంవేయుటకు నిశ్చయించి 1290ఫ 1924 విక్రయపత్రి ఏకకర్రిగ్రామ కాపురస్తుడు వెంకటసుబ్బారెడ్డిగారి కుమారుడు దువ్వూరు నారాయణరెడ్డిగారి పరువులను రెండుపర్యాయములు అక్రమంగా జప్తుచేసి వేలం వేయించారు. అప్పటి నాయుడుపేట ఎట్టేటు తహసీలుదారుగారగు కోటయ్యనాయుడుగారితో చెప్పుకొనగా పరిష్కరిస్తారని ఇదిగో అదిగో అని నెలలు గడచెను. ఇప్పటికి మూడవ మారు మరల బండిని జప్తుచేశారు.

—ఒక రైతు

అగ్నిప్రమాదము.

వెలుగోడు తాలూకాలోని కోడూరుగ్రామము 8/10 వంతు 24-8-37 మధ్యాహ్నం 1 గంటవేళ అగ్నిప్రమాదమునకులోనై జనులు కట్టుగుడ్డలతో దూరవెలుపలకు రావలసివచ్చెను. ఇండ్లలోని లోహపాత్రలు, బంట్లు, ఇతర వ్యవసాయపు పనిముట్లు, గరిసెలలోనివిధధాన్యములు, వేయకాయ, పత్తిగ్రాసము, కాలి చిక్కములుగట్టిపోయినవి. మొత్తమునకు రు 40000 లు నష్టమని అంచనా వేయబడినది. మైలవరం పురం సంఘమును, గణపవరం, వరిగామ కర్రడిక మున్నగు పరిసరగ్రామవాసులును, ఆహారసామగ్రితో సహాయపడి ఆపన్నులనిప్పటివరకు గాపాడుచున్నారు. కోడ్లు మున్నగు చిన్నజంతువులకు దక్క మనుష్యులకు, పశువులకు ప్రాణాపాయములేదు.

—కోడూరు పౌరుడు.

కందుకూరుతాలూకా గ్రామోద్యోగుల సభ.

మైసభ కందుకూరు రిజిస్ట్రీ డివిజనల్ ఆఫీసు గారధ్యక్షతన గతనెల 24 తేదిజరిగింది. 200మంది గ్రామోద్యోగీయులు విచ్చేసిరి. శ్రీమన్నభగారు సాయంకాలముగారు సంఘశ్రేయోభివృద్ధులనుగురించి ఉపన్యసించిరి. ఇతరతాలూకాల గ్రామోద్యోగులు కూడుకొందరువచ్చియుండిరి వారి వారి తాలూకాలలో నూడ యిట్టిసభలను స్థాపించి, జిల్లాసభను స్థాపించవలసినదిగా జిల్లావారిని కోరబడెను.

ఈసభమునకు యడ్లా. వెంకురామానాయుడుగారు (జిల్లాబోర్డుమెంబరు) అధ్యక్షులుగాను, వి. వీరాంజనేయులుగారు ఉపాధ్యక్షులుగాను, యస్. రాజారావు, జి. శ్రీనివాసాంజనేయులు కార్యదర్శులుగాను ఎన్నుకొనబడిరి.

వేదగిరి అప్పన్నధనాకాయస్థ్యయ్య

నిరంతర వివాహాముపై దాడి

గతనెల 21 వ తేది వెంకటగిరిలో ప్రథమద్వితీయ వివాహవివాహం జరిగింది. పాణిగ్రహణం 6 గంటలకు బాణసంచాలమోతలు జరుగుచుండగా ఎన్నికలలో ఎన్నికయిన ఆధారపడి వుండిన వారు కొంచెము కర్తవ్యంగా కోపగ్రస్తులైపోయి ఎస్టేటు వారు బందుకట్టివ్వరు పంచిని అరటిస్తంభములు మామిడాకులతోరణములకొరకు ఆర్డరివ్వని వారిని చెప్పారట. అంతనై పాపము వైద్యసంఘము వారు తామే పంచిని అరటిస్తంభములను విచ్చే కారట.

ఎస్టేటువారు యిలాటి పనులు చేయుటవలన పుత్తడ్డులు చేసుకోవడని ముండగీరులు వాపోవుచు చెప్పి యీపనిచేకాగని కొందరంటారు. ఇది నిజమైతే ఆదాయవ్యయం చేసినవారిపై ఎస్టేటువారు తగు మైకవర్యం చిపికొనవలసివుంది. తమశక్తితో ఇటువంటివి జరక్కుండా తగిన కట్టుదిట్టం చేయవలసి వుంది. మౌనం వహించివుండే అనుమానాలకు అస్పదమౌతుంది.

—వారుడు.

అమెరికాలో పిల్సుబర్గ్‌లో విమానమొకటి క్రిందబడి ప్రమాదలయింది. 13 మంది మరణించిరి. వీరిలో 10 మంది ప్రయాణీకులు కలరు.

తిరుపతి దేవస్థానం తీర్వల నెటిల్మెంటు

తిరుపతి దేవస్థానము ఎస్టేటు యిలాకాకు సంబంధించిన అన్నితాలూకాలయందలి గ్రామాలలోని భూమిశిస్తులను సెటిల్మెంటు గావింపవలసి శ్రోతములుచేయుమండిన ఆంధ్రోశమునకు ఫలితముగా ప్రత్యేకాధికారము తిరుత్తణి కచ్చిరాయంతాలూకాల గ్రామాల భూమిశిస్తులను సెటిల్మెంటు గావించుటకొరకు ఎస్టేటువారు చేసిన ఏర్పాటు ననుసరించి గవర్నమెంటు సెటిల్మెంటు ఛార్జీవారు కొలది వీక్షణాలనుండి

ప్రపంచసంగ్రామ భీకర పరిస్థితులు

సామ్రాజ్య స్థాపనకై ముసులోని ఎత్తులు

జర్మనీ, రష్యా దేశములు సంసిద్ధులగుచుండుట అబిసీనియాలో చిత్రవధలు- స్పెయిన్‌లో పాదరస గనులపై ఇటలీకన్ను- ఇటలీ యుగోస్లావియా ఒడంబడిక.

ముసోలినీ సింహగర్జనము.

నేడు మహాసంగ్రామ మేఘములు కారుచీకటులవలె క్రమ్ముకొనుచున్నవి. ప్రతిదేశమును శాంతి రక్షణమను పేరున ఆయుధ నిర్మాణమును విపరీతముగా గావించుకొనుచున్నది. కోట్లకొలది రూప్యములను ఖర్చుపెట్టుచున్నది. ఇనుము, ఉక్కునకు కఱవు యేర్పడినదనియు, కొన్నిదేశములలో యినుము కొరకై యుద్ధసామాగ్రుల పని కొంతకాలము నిలుపవలసివచ్చెనన్నచో యుద్ధ పరికరములు ఎటులతయారు చేయబడుచున్నవో తెలియగలదు.

ఈయుద్ధజ్వాలలు చెలరేగుటకు మూలబీజములు గతమహాసంగ్రామ ఫలితములే. జర్మనీ, ఇటలీ, ఆస్ట్రియా, హంగరీ దేశములకు విశేష నష్టముకలిగెను. అప్పటినుండియు యీదేశములు ప్రతీకారము సలిపి తమపూర్వౌన్నత్యమును చాటి తమహక్కులను సంపాదించుకొనవలెనని పట్టుదలతో ప్రయత్నము సల్పుచుండెను. జర్మనీదేశం తన వలసరాజ్యములు కావలెనని కోరుచున్నది. ముసోలినీ రోమను సామ్రాజ్యమునునిర్మింప యత్నించుచున్నాడు. రష్యావారు జర్మనీవలన ఏక్షణమైనను అపాయము కలుగగలదని సంసిద్ధులగుచున్నారు.

గతయుద్ధానంతరం యేర్పడిన నానాజాతిసమితి ఛిన్నాభిన్నమై పోయినది. ముసోలినీ అబిసీనియాను కబళించుచుండ ఏమియుచేయలేక వున్నది. ముసోలినీ అబిసీనియా ఆక్రమణతోనే తృప్తి చెందినటులలేదు. పెద్దరోమను సామ్రాజ్యమును స్థాపించ నుద్దేశించినటుల సూచనలు కన్పట్టుచున్నవి. అబిసీనియాతో చేసిన యుద్ధకాలంలో ఆంక్షలను ప్రయోగించిన దేశములపై తాను ప్రతీకారము సలుపనుద్దేశించి నటుల గతనెల 18 తేదీ జరిగిన ఫాసిజం వార్షికోత్సవ సందర్భమున ముసోలినీ గావించిన ఉపన్యాసంవల్ల విదితమగుచున్నది.

స్పెయినుదేశంలో నేడుజరుగుచున్నది తిరుగుబాటుకాదు. ఇతరదేశములు మారు పేరున స్పెయిన్‌లో యుద్ధముచేయుచున్నాయి. జర్మనీ ఇటలీ, రష్యా, సైన్యములునేడు స్పెయిన్ దేశములో కలవు. ప్రభుత్వంవారి పక్షమున రష్యావారును ప్రతిపక్షుల పక్షమున ఇటలీ, జర్మనీవారును కలరు.

స్పెయిన్ విషయమున ఇతరదేశములు జోక్యము కలుగజేసుకొనకూడదని ఒకఅంతర్జాతీయ తాటస్థ్య స్థాయి సంఘము యేర్పాటు చేయబడియుండెను.

ఫిబ్రవరి నెలలో 60 వేలమంది ఇటలీసైనికులు స్పెయిన్ దేశమందుండిరని ఆరోపణ చేయబడెను. స్పెయిన్‌లో వున్నవిదేశీసైనికుల నందరిని ఆయాదేశములు తీసుకొనిపోవలయునని తాటస్థ్యసంఘము [illegible] చర్చజరుగగా, స్పెయిన్‌లో యుద్ధము [illegible] కమానిస్టులు పూర్తిగా పరాజయము [illegible] ఇటలీవారింటేయుం స్పెయిన్ దేశము వదలరని ఇటలీ ప్రతినిధి సీనరు గాండ్రీగారు స్పష్టముగా ప్రకటించిరి. ఈప్రకటన అన్నిదేశములను కలవరపరచినదైనెను. ఫాసిజం వార్షికోత్సవ సమయమున ముసోలినీగావించిన గర్జనములు, తాటస్థ్య స్థాయిసంఘమున సీనరుగాండ్రీగారు గావించిన ప్రకటన రెండును ఫ్రాన్సు బ్రిటను దేశములందు ఆందోళనకలుగజేసాయి.

ముసోలినీ స్పెయిన్ వ్యవహారాల్లో జోక్యం కలుగజేసుకొనడానికి మరో కారణంకూడా కలదు. ప్రపంచానికంతా గొప్పవగు పాదరసపు గనులు స్పెయిన్‌లో అల్మడెన్‌లో గలవు. స్పెయిన్‌లో తిరుగుబాటు ఆరంభించుటకు పూర్వం యీగనులు ఇటాలియనుల స్వాధీనంలో వుంటూవుండేవి. కవులు కాలము పూర్తియగుటచేత తిరిగి స్పెనిష్ ప్రభుత్వమువారి స్వాధీనమైనాయి. ఈ గనులను జయించవలెనని విద్రోహులు చాల పట్టుదలగా వున్నారు. ముసోలినీ విద్రోహులను సహాయం చేయడం యీగనులమీద కన్నేసినందువలననే యని వూహించవచ్చును.

అబిసీనియాలో చిత్రవధలు.

అబిసీనియా దేశంలో ముసోలినీ చిత్రవధలు గావించుచున్నా నానాజాతి సమితి తెల్లబోయిన మొఖము వేసుకొని వుండేకాని కుంయి, కంయి అనలేకుండావుంది. ఒకనాడు 700 మంది అబిసీనియనులు అడిస్ అబాబాలోని అమెరికా రాయబారి శరణుజొచ్చిరి. వారికి ఆయన 3 రోజులు పాటు అమెరికా కార్యాలపు ఆవరణలో ఆశ్రయమిచ్చెను. ఆమూడురోజులు తర్వాత వారిని రక్షించమని ఇటాలియన్ అధికారులు మాట యిచ్చినమీదట ఆయనబయటికి పంపెను. కాని వారు బయటికిపోయినవెంటనే 700 మందిలో ప్రతియొక్కరిని చిత్రవధచేసిరి.

రాస్‌దస్తా అబిసీనియా సేనాధిపతి దేశభక్తిగల రాజవంశీయుడు. తనసర్వస్వము దేశరక్షణకై అర్పించిన త్యాగశీలి. ఇటలీవారితో 4 మాసములు పోరాడి ప్రపంచమంతటిచేతను శెభాష్ అని అనిపించుకొనిన ధీశాలి. అట్టివీరుని ఇటలీ ప్రభుత్వము అరెస్టుచేసుకొనిపోయి ఎట్టివిచారణ లేకుండ హత్యగావించిరి. ఈ దారుణకృత్యమునకు యూరోపేగాక ప్రపంచమంతయు హాహాకారమొనర్చుచున్నది. ఇదియేమని ప్రశ్నించువారు లేరు.

ఇటువంటి ఘోరకృత్యములను నాగరికతయను పేరుతో ఇటలీవారు గావించుచున్నను దిక్కులేకున్నది. నానారాజ్యసమితి సభ్యులు చేతులకు గాజులు తొడుగుకొని కూర్చున్నారు.

ఇటలీ యుగోస్లావియాసంధి.

అబిసీనియా, స్పెయిన్‌లో ఇటలీవ్యవహారములు యిట్లుండగా యుగోస్లావియాతో ఒకసంధి ఇటలీ గావించుకొంది. ఈసంధిలోని ప్రధానాంశములివి:

"ఉభయరాజ్యములును తమ సరిహద్దులను, ఆడ్రియాటిక్ సరిహద్దులను ఇపుడున్న వాటిని ఇటులనే కాపాడవలెను. ఏదైన ఇతరరాజ్యము ఒకటిగాని, కొన్నిరాజ్యముల కూటముగాని ఈ రెండు రాజ్యములలో ఏయొక్కదానిపై యుద్ధమునకు దిగినను ఆశత్రుపక్షమునకు అనుకూలముగా ఇది ఏ సందర్భములోను మెలగరాదు. అంతర్జాతీయమైన చిక్కులుగలిగి తమ సామాన్యక్షేమములకు ప్రమాదము ఘటిల్లునని తోచినచో ఈ రెండు రాజ్యములు ఆత్మరక్షణ నిమిత్తము పరస్పరసహాయము గావించుకొనవలెను. పై పరిస్థితులలో శత్రుపక్షమువారు రాకపోకలకుగాని, యుద్ధరంగముగాగాని ఉపయోగించుకొనకుండ కట్టుదిట్టములను గావింపవలెను.

ఈవిధంగా ఇటలీ తనయొక్క బలమును వృద్ధి చేసుకుంటున్నది.

జర్మని

గత మహాసంగ్రామ ఫలితంగా జర్మనీ పోగొట్టుకొన్న వలసరాజ్యములను మరల సంపాదించాలంటాడు హిట్లరు. ఆరాజ్యాలుగాని లేక వాటికి బదులు మరేయితర రాజ్యాలుగాని లభించునంత వరకును జర్మనీ శాంతముగనుండజాలదట. ఈవిషయాన్ని హిట్లరు జనవరి 31 తేదీన రీచ్‌స్టాగ్ యందు గావించిన ఉపన్యాసంలో స్పష్టపరచాడు. ఇందువిషయమై యేవిధమైన రాజీప్రస్తావలకు అవకాశం లేదన్నాడు. యుద్ధానికి తయారన్నాడు.

బ్రిటను ఇందుకు జవాబిచ్చుచు వలసరాజ్యాలు మరల జర్మనీకి యివ్వడానికి వీలులేదు, కాని జర్మనీకి కావలసిన ముడిపదార్థముల సప్లయినివిషయమై జర్మనీతో ఒడంబడిక గావించుకొనుటకు ఆక్షేపణలేదనింది. వలసరాజ్యాలను తిరిగియిచ్చుటకు నిరాకరించటానికి కారణాలు బ్రిటనుతెలుపుతూ యీసమయంలో కాలనీలను యిస్తే బ్రిటిషు సామ్రాజ్యానికి అపాయకరంగా వుంటుందనింది.

జర్మనీ యుద్ధసన్నాహంగురించి "టాంకరు" అనేపత్రిక క్రిందివివరాలుప్రకటించింది. అవిధంగా ప్రకటించినందుకుగాను జర్మనీదేశంలో ఆపత్రిక వుండకూడదని హిట్లరు నిషేధించాడు. ఆపత్రికలో యిలావుంది:—

"జర్మనీ దేశంలో యుద్ధసామాగ్రి బ్రిటను దేశానికన్న అధికంగా చేయబడు చున్నాయి. గతనాల్గు సంవత్సరాల్లో 25 వేలలక్షల పౌనులు వెచ్చించబడింది. ఒకసంవత్సర బ్రిటిషు బడ్జెటు అన్నిఖర్చులుచేరి 8 వేలలక్షలపౌనులుండగాజర్మనీదేశం ఒక్క యుద్ధసామాగ్రులకే ఒక్కొకసంవత్సరం 6250 లక్షల పౌనులు వెచ్చించింది.

ఏక్షణం యుద్ధంసంభవించినా ఎదుర్కొనడానికి జర్మనీతయారుగావుంది.

దేశంలో ప్రతిఫ్యాక్టరీ గురించి, యుద్ధసంభవించేయెడల ఎంతవరకు పనిచేసి, సప్లయిచేయగలదని విచారణజరిగి లెఖ్ఖలు తయారుచేయబడ్డాయి. యుద్ధం ప్రారంభమైతే జర్మనీవారు క్రొత్తగుడ్డలను తయారుచేసికొనరట. వున్నగుడ్డలతోనే కాలంగడిపి ఫ్యాక్టరీలను మరోవిధంగా ఉపయోగించుటకు యేర్పాట్లు చేయబడుచున్నవట."

రష్యా—

రష్యా దేశంకూడా యుద్ధానికి తయారుగావుంది. దేశంలో పడమటి సరిహద్దున ఆర్కిటిక్ సముద్రంమొదలు నల్లసముద్రంవరకును 1000 మైళ్లు నేలలో కోటలు ఉక్కుతోను కాంక్రీటుతోను కట్టబడివున్నాయి. కోటలపైన చెట్లువేయబడి ఆనవాలుపట్టించకుండా చేయబడివుంది. విమానముల నుండి వేయబడు బాంబులవలన ధ్వంసముచేయబడనివిధముగా ఉక్కుతలుపులునిర్మింపబడి వున్నవి. విషవాయువులు ప్రయోగింపబడినను వాటినెదుర్కొనుటకు యేర్పాట్లుకూడ గావింపబడివున్నవి. ఈ కోటలలో నాల్గునెలల గ్రాసము చేర్చబడివుంది. యుద్ధసామాగ్రులు, యీకోటల నిండా వున్నాయి. దాడివచ్చు శత్రుసైన్యములపైన నిమిష నిమిషమునకు వేలకొలది గుండ్లు ప్రేల్చగల ఫిరంగులు, తుపాకులు కలవు.

National Indian Life Insurance Co. Ltd

Managing Agents:—
MARTIN & CO.,

12, Mission Row,
CALCUTTA.

RESULT OF 1935 VALUATION.

Reversionery Bonus of Rs. 62—8 per Rs. 1,000 for the Quinquennium 1930—34.

On all wth Profit Policies in full force on 31st December, 1934.

INTERIM BONUSES ALSO DECLARED.

In thirty years of efficient and honest service of the Company has attained an outstanding position amongst Insurance Companies in India.

Total Assurances in force about Rs. 2,00,00,000
Annual Premium Income over Rs. 10,00,000

YOUR future is SAFE with the
National Indian Life Insurance Co., Ltd.,

For particulars apply:—

T. V. RAGHAVIAH
Secretary.
(Madras Branch Including Niatve States
324, Thambu chetty St. MADRAS.

కాంగ్రెస్ ఫోటోగ్రాఫర్

యిటీవల జమీన్‌రైతుపత్రికలో ప్రచురించిన ఫోటోలు తయారుచేసిన వారమున్నూ, మంచి అనుభవముకలిగినవారుగాను, యికముందు జరుగుదు పరిస్థితులకు అల్పాహారవిందులకు ఫోటోలు తీయుటకు యీక్రింది అడ్రసుకు వ్రాసి యేర్పాటు చేసుకోవలయునని ప్రార్థించుచున్నాను.

అడ్రస్:— వి. కృష్ణరావు
జమీన్‌రైతుప్రెస్, నెల్లూరు.

వ్యాగారి సమాధానం

[illegible] కృష్ణప్రతాపాలపురి కొండ్రు క్రిష్ణ [illegible] వారి తీర్మానములకు అభ్యర్థన [illegible] కార్యాలయ [illegible] వ్యక్తిగత గౌరవమును, వ్యాపారపు [illegible] [illegible] [illegible]

సమాజైక్యము

ఆంధ్ర రాష్ట్రీయ కాంగ్రెసు కార్య-సంఘ సమావేశము

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు పక్షమువారు ఏప్రిలు 28, 29 తేదులలో విజ్ఞానమందిరమున సమావేశమై పలు తీర్మానములు చేసిరి. వీనిలో 16 తేదీల ఎన్నికలకు సంబంధించినవి ముఖ్యమైనవి.

(1) 20—4—37 ప్రతిజ్ఞలోనుండి గ్రామ పట్టణ ప్రాంతాల కాంగ్రెసు సంఘముల నిర్మూలము చేయుటకు.

(2) 20—4—37 నాటికి కాంగ్రెసు సభ్యులు పరిపక్వతలేక్కువ మొత్తము కాంగ్రెసు సభ్యులయిక్కువ ఎన్నికలకు అవకాశము.

(3) 9—5—37 నాటికి కాంగ్రెసు సంఘాధ్యక్షులు కార్యవాహకులు కార్యనిర్వాహక వర్గము ఏర్పరచుకొనుటకు కాంగ్రెసు సభ్యుల సమావేశము.

(4) 16—5—37 జిల్లా కాంగ్రెసు సంఘ ప్రతినిధులు కార్యదర్శులు కార్య నిర్వాహకవర్గ ఎన్నిక.

30—5—37 తేదీ 16 వ ఆంధ్రరాష్ట్ర మహాసభ కమ్మిటులచ్చిన సంఘాల కాంగ్రెసు ప్రాథమ్యాన్ని గ్రామము అంగీకరించి తీర్మానించిరి.

స్వదేశీ ప్రదర్శనము.

ఆంధ్రరాష్ట్రీ ఖద్దరోద్యమ స్వదేశీ ప్రదర్శనము చేయవలెనని.

ఆర్గనైజింగు కార్యదర్శి.

వేలూరుపాడు తీర్మానము చేసుకొని ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసుసంఘమునకు రెండు 1 కి 75 ల వేతనమైన ఆర్గనైజింగు కార్యదర్శిని నియమించవలెనని. ఈ కార్యదర్శి ఇతర ఫ్రోగ్రాము లవలే భూస్థాపితము అయిపోయినట్లు చేయలేదని. అందుకై విరాళాలు అయిదు 5 వేలు లోపల ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసునందు ఉన్నట్లు, వచ్చినట్లు నివేదించలేదు.

కృష్ణాజిల్లా రైతుసంఘము

ఏప్రిలు 20 వ తేది వరకు [illegible]

[illegible] చర్చ జరిగి [illegible] ప్రాంతాలలో [illegible] ప్రాంతాలలో [illegible] ప్రాంతాలలో